# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 01 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 304/ పేజీలు : 8 / వెల : రూ.5/-




మంత్రి నారాలోకేశ్‌ను కలిసిన మంచు విష్ణు..



## అధికార యంత్రాంగం...
# అప్రమత్తంగా ఉండాలి

'ఫెయింజల్' తుపానుపై చంద్రబాబు సమీక్ష

పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలి

ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముంది

**అమరావతి:** 'ఫెయింజల్' తుపానుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో చర్చించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం మధ్యాహ్నానికి తుపానుగా మారినట్లు భారత వాతావరణశాఖ పేర్కొంది. దీనికి ఫెయింజల్‌గా నామకరణం చేశారు. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ శనివారం మధ్యాహ్నానికి కారైకాల్ (పుదుచ్చేరి), మహాబలిపురం (తమిళనాడు) మధ్యలో తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. ఈ కారణంగా ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ఇన్‌ఛార్జి డైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు.

## బియ్యం అక్రమ రవాణాపై పవన్ సీరియస్...
# ఆ విషయాన్ని స్వాగతిస్తున్నాం..!!

అక్రమంగా బియ్యం రవాణా చేసిన అంశాన్ని గతంలో ప్రశ్నించాం..

- ఇప్పుడు ఆ ప్రాంతంలో పవన్ పర్యటన ద్వారా తమ వాదనకు బలం చేకూరింది
- రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు
- తనిఖీల్లో భాగంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా, గోదాముల్లో నిల్వలు బయటపడ్డాయ
- ఇవన్నీ కాకినాడ పోర్టు నుంచి నౌకల ద్వారా తరలిస్తున్నట్లు గుర్తించారు..
- విదేశాలకు బియ్యం అక్రమంగా తరలించడంతో బయటకొచ్చాయి
- గత ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలపై భాజపా గళం వినిపించింది
- పార్లమెంటు సమావేశాల్లోనే పలు అభివృద్ధి అంశాలపైనా మాట్లాడతామని చెప్పారు
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

బియ్యం అక్రమ రవాణాపై తనిఖీలు జరుగుతున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.

**అమరావతి:** బియ్యం అక్రమ రవాణాపై తనిఖీలు జరుగుతున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అనేక సందర్భాల్లో భాజపా ఈ అంశంపై పోరాడుతూనే ఉందన్నారు. ఈవిషయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్



కల్యాణ్ సీరియస్‌గా తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కాకినాడ పోర్టును కేంద్రంగా చేసుకొని విదేశాలకు అక్రమంగా బియ్యం రవాణా చేసిన అంశాన్ని తాము కూడా గతంలో ప్రశ్నించామని.. ఇప్పుడు ఆ ప్రాంతంలో పవన్ పర్యటన ద్వారా తమ వాదనకు బలం చేకూరిందని చెప్పారు. రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వివిధ ప్రాంతాల్లో చేసిన తనిఖీల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా, గోదాముల్లో నిల్వలు బయటపడ్డాయన్నారు. ఇవన్నీ కాకినాడ పోర్టు నుంచి నౌకల ద్వారా తరలిస్తున్నట్లు గుర్తించారని చెప్పారు. గత ప్రభుత్వంతో,

..2లో..



## తిరుమలలో రాజకీయ ప్రసంగాలపై
# నిషేధం..!!

తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయం

తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలుగుతోంది

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

శ్రీవారి ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయించింది.

**తిరుమల:** శ్రీవారి ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయించింది. గత కొంత కాలంగా కొందరు రాజకీయ నాయకులు దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రసంగాలు, విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. దీంతో తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలుగుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ ప్రసంగాలను నిషేధించాలని తితిదే బోర్డు ఇటీవల తీర్మానించింది. దీన్ని తాజాగా అమలులోకి తీసుకువచ్చింది. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.



## దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చే
# రాష్ట్రం మనదే..

- అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం
- పింఛన్ల కింద ఐదు నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చాం
- పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చాం
- పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించాం
- లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేశాం
- ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా..
- అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం
- రాయదుర్గం ప్రజల్లో వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటాం
- హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం
- రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం
- ఇక్కడున్న నేమకల్లు ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత మాది
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చా..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**నేమకల్లు:** అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం ప్రసంగించారు. రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. "దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే. పింఛన్ల కింద ఐదు నెలల్లో

..2వ పేజీలో

## ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం...
# గుడ్ న్యూస్..!!

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే లక్ష్యంగా అడుగులు

- డిసెంబర్ రెండోవ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబోతోంది
- ప్రస్తుతం రేషన్ కార్డులకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలలో మార్పులు చేర్పులు
- ఇతర సర్వీసులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించాలని భావిస్తోంది
- గత నాలుగేళ్లుగా అందరికీ కొత్త రేషన్ కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయింది
- గత ప్రభుత్వం ఏదో ఒక సాకు చెప్పి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా క్యాన్సిల్ చేసింది
- అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టరేస్తోంది
- మొత్తానికి ఏపిలో నాలుగేళ్ల తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల మంజూరు చేసేలా ప్రభుత్వం అడుగులు

2లో



ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. డిసెంబర్ రెండోవ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబోతోంది. ప్రస్తుతం రేషన్ కార్డులకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలలో మార్పులు చేర్పులు చేసి.. ఇతర సర్వీసులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించాలని భావిస్తోంది. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయకపోవడం.. మంజూరు చేసిన కార్డులకు కోతలు విధించడం.. నిబంధనలు సడలించకుండా కఠినంగా వ్యవహరించటంతో.. గత నాలుగేళ్లుగా అందరికీ కొత్త రేషన్ కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయింది. దీంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఎన్నోసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా కూడా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. ప్రత్యక్షంగా పరోక్షంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తే పథకాలు తీసుకునే లబ్ధిదారుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉందని గత ప్రభుత్వం పూర్తిగా రేషన్ కార్డులను కోత విధించింది. ప్రతి ఆరు నెలలకు కొత్త రేషన్ కార్డులను గత ప్రభుత్వం మంజూరు చేస్తామని హామీ ఇచ్చినా కూడా.. ఏదో ఒక సాకు చెప్పి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా క్యాన్సిల్ చేసింది. ఈ నేపథ్యంలో అటువంటి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త పథకాలకు లేదా గుర్తింపు

ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. డిసెంబర్ రెండోవ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల..

సూర్య
ఆదివారం 01 డిసెంబర్, 2024

# ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్..!!

(మొదటిపేజి తరువాయి)

కోసమో రేషన్ కార్డుల జారీలో వివక్ష చూపమని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే లక్ష్యంగా పేదలందరినీ ఆదుకొని వారికి అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఉందని.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఏపీ వ్యాప్తంగా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులు 30,611 కాగా.. స్ప్లిటింగ్ కోసం వచ్చిన కార్డులు 46,918 వరకు ఉన్నాయి. కార్డులో సభ్యుల చేర్పుల కోసం మార్పుల కోసం 2,13,007.. తొలగింపు కోసం 36,588.. చిరునామాల మార్పు కోసం 8263, కార్డు సరెండర్ కోసం 685.. మొత్తం 3,36,072 దరఖాస్తులు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నాయి. వారితో పాటు రాష్ట్రంలో కార్డు కోసం ఎదురుచూస్తున్న వారందరూ కూడా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. డిసెంబర్ నెల ఆఖరిలోపు దరఖాస్తును పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన వారందరికీ కూడా సంక్రాంతి కానుకగా కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. మొత్తానికి ఏపిలో నాలుగేళ్ల తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల మంజూరు చేసేలా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

### బియ్యం అక్రమ రవాణాపై పవన్ సీరియస్..

## ఆ విషయాన్ని స్వాగతిస్తున్నాం

**(మొదటిపేజి తరువాయి)** ఆ పార్టీతో సంబంధం ఉన్న నాయకుల పేర్లు.. విదేశాలకు బియ్యం అక్రమంగా తరలించడంతో బయటకొచ్చాయన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలపై భాజపా గళం వినిపించిందన్నారు. వైఎస్సార్ జిల్లాలోని ఆర్టీపీపీ బూడిద తరలింపుపై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకరరెడ్డి వర్గీయుల మధ్య తలెత్తిన వివాదం గురించి పురందేశ్వరిని మీడియా ప్రశ్నించింది. దీంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు వారిద్దరినీ పిలిచారని.. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సీఎంకు తన వివరణను ఇచ్చారని చెప్పారు. ఇది ఆ ఇద్దరి నాయకుల మధ్య వ్యాపార సంబంధ అంశమన్నారు. రాష్ట్రానికి తీసుకురావాల్సిన నిధుల గురించి కేంద్రంతో చర్చిస్తున్నామని.. పార్లమెంటు సమావేశాల్లోనే పలు అభివృద్ధి అంశాలపైనా మాట్లాడతామని చెప్పారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాజమహేంద్రవరం నియోజకవర్గానికి రూ.98 కోట్లను అఖండగోదావరి అభివృద్ధికి కేటాయించిందని అన్నారు.

## మంత్రి నారాలోకేశ్‌ను కలిసిన మంచు విష్ణు..

**టాలీవుడ్ ప్రముఖ నటుడు, మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను ప్రత్యేకంగా కలిశారు. శనివారం (నవంబర్ 30) వీరిద్దరూ పలు విషయాలపై మాట్లాడుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను టాలీవుడ్ హీరో మంచు విష్ణు ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సినిమా ఇండస్ట్రీతో పాటు పలు విషయాలపై



మాట్లాడుకున్నారు. అనంతరం నారా లోకేశ్ తో భేటీకి సంబంధించిన విషయాలను ట్విట్టర్ ద్వారా పంచుకున్నాడు మంచు విష్ణు. 'మై బ్రదర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశాను. ఎన్నో విషయాలపై చర్చించుకున్నాం. ఆయన పాజిటివ్ ఎనర్జీ నిజంగా అద్భుతం. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను. హర హర మహాదేవ' అని ట్విట్టర్ లో రాసుకొచ్చాడు మంచు విష్ణు. అయితే నారా లోకేశ్ తో ఎందుకు భేట అయ్యాడో మాత్రం క్లారిటీగా చెప్పలేదు మంచు వారబ్బాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్శిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ శివుడిగా కనిపించనున్నాడు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా తదితర స్టార్ నటీనటులు వివిధ పాత్రల్లో మెరవనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.

## తుఫాన్ బీభత్సం..!

### ఏపీలో ఈ ప్రాంతాలకు భారీ రెయిన్ అలెర్ట్..

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను గత 6 గంటల్లో గంటకు 13 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఈ రోజు 30 నవంబర్ 2024 భారత



కాలమానం ప్రకారం ఉదయం 08.గం.30 ని .లకు ,ఉత్తర అక్షాంశం 12 .3 ీ తూర్పు రేఖాంశం 80.9 ీవద్ద అదే ప్రాంతము లో కేంద్రీకృతమై ఉంది. ఇది ట్రింకోమలీ(శ్రీ లంక )కి ఉత్తర ఈశాన్యముగా 420 కి.మీ, నాగపట్టణానికి ఉత్తర వాయవ్య దిశగా200 కి.మీ., పుదుచ్చేరికి తూర్పు ఈశాన్యముగా 120 కి.మీ. చెన్నైకి ఆగ్నేయంగా 110 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది పశ్చిమ దిశగా కదిలి, ,నవంబర్ 30 వ తేదీ మధ్యాహ్నం సమయంలో ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి దగ్గర , కారైకాల్, మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో , గంటకు 70-80 కి.మీ., గరిష్టం గా 90 కి .మీ ఈదురుగాలుల వేగం తో ఈ తుపాను తీరాన్ని దాటే అవకాశం ఉంది.

వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచన :

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం : ఈరోజు:-** తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశము ఉంది భారీవర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ & రాయలసీమ :- ఈరోజు:-** తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశము చాలా ఉంది. భారీ నుండి అతి భారీ వర్షాల తో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-50 -60 కి మీ వేగం,గరిష్టం గా 70 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది

**రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-40 - 50 కి మీ వేగం,గరిష్టం గా 60 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

### సీఎం రేవంత్ ప్రకటనపై...

## రైతుల్లో ఆసక్తి.!

### రైతు పండుగ బహిరంగ సభ..

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. అమిస్తాపూర్ లో రైతు పండుగ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారు. అంతకుముందు అన్నదాతలతో కలిసి రైతు పండుగలో పాలుపంచుకోవడానికి.. ఉమ్మడి పాలమూరుకు వస్తున్నా అంటూ ట్వీట్‌లో వివరించారు రేవంత్‌రెడ్డి.. ఈ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరుగుతున్న రైతు పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం రేవంత్. ముందుగా రైతు పండుగ సదస్సులో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం రేవంత్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే..

**(మొదటిపేజి తరువాయి)** రూ.18వేల కోట్లు ఇచ్చాం. పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చాం. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించాం. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేశాం. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా. అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం. రాయదుర్గం వెనుకబడిన ప్రాంతం. ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. రాయదుర్గం ప్రజల్లో వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటాం. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. ఇక్కడున్న నేమకల్లు ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత మాది. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చా" అని చంద్రబాబు అన్నారు. "పింఛన్ల పంపిణీలో పైసా అవినీతి ఉండకూడదని గట్టిగా చెప్పా. కష్టపడి పనిచేసి సంపద పెంచుతాం.. పేదలకు పంచుతాం. పేదలకు అనేక రకాలుగా మేలు చేయాలని ఉంది.. సమస్యలు కూడా



ఉన్నాయి. పేద కుటుంబాల ఖర్చులు తగ్గించి.. ఆదాయం పెంచుతాం. రాష్ట్రంలో ఇప్పటికే 198 అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 50లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. సిలిండర్‌కు మీరు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నాం. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారు. ఉచిత ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకోను. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారు. మేం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నాం. మత్తుపదార్థాల నిర్మూలనకు 'ఈగల్' పేరుతో డేగకన్ను ఉంచాం. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయి. ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తాం. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారు. రేషన్ బియ్యం వ్యాపారులను వదిలిపెట్టం.. కఠినచర్యలు ఉంటాయి. ఎక్కడ చూసినా మాఫియా, దోపిడీ ఉంది.. అంతా ప్రక్షాళన చేస్తాం" అని సీఎం స్పష్టం చేశారు.

## ఒక్క ఫోన్ కాల్.. జీవితాల్లానే మారుస్తోంది..

### తేరుకునేలోపే ఖాతాల్లోని రూ. కోట్లు మాయమవుతున్నాయి!

**మీరు అతిపెద్ద మల్లీ లాండ్రిన్ స్కామ్‌లో ఉన్నారు. అయా ఖాతాల నుంచి కొన్ని కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్ జరిగింది. ఈ స్కామ్‌లో మీరే ప్రధాన నిందితులని, మేము చెప్పిన దాని ప్రకారం చెయ్యకపోతే అరెస్ట్ అవ్వక తప్పదు.. అంటూ అగంతకుల ఫోన్ కాల్స్..!**

దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ మోసాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే కొత్త రకం మోసాలు మరింత ఎక్కువ అయ్యాయి. ఇందులో బాధితులు పెద్ద మొత్తంలో డబ్బులు కోల్పోయామని లబోదిబో మంటూ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిస్తున్నారు.




దీంతో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. మీరు అతిపెద్ద మల్లీ లాండ్రిన్ స్కామ్‌లో ఉన్నారు. అయా ఖాతాల నుంచి కొన్ని కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్ జరిగింది. ఈ స్కామ్‌లో మీరే ప్రధాన నిందితులని, మేము చెప్పిన దాని ప్రకారం చెయ్యకపోతే అరెస్ట్ అవ్వక తప్పదు%ో% మిమ్మల్ని ఆ దేవుడు కూడా రక్షించడు అంటూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పెద్ద మొత్తంలో డబ్బులను కొల్లగొడుతున్నారు సైబర్ నేరస్తులు%ో% ఈ రకంగా ఈ సంవత్సరం ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 300 కోట్లకు పైగా రూపాయలను పోగొట్టుకున్నారు బాధితులు.

**అసలు డిజిటల్ అరెస్ట్ అంటే ఏమిటి..?**

ముందుగా మీకు పోలీస్ ఆఫీస్ ఫోటో డీపీతో ఉన్న ఒక కాల్ వస్తుంది. అనంతరం మీ పేరుతో ఒక డ్రగ్స్ పార్సెల్‌ను ముంబై పోలీస్ ఆఫీసర్లు పట్టుకున్నారు. వాటిలో డ్రగ్స్ తోపాటు విలువైన పాస్‌పోర్టులు ఉన్నాయంటూ భయభ్రాంతులకు గురిచేస్తారు. ఒకవేళ మీరు మేము కాదు అని చెప్పినా, మీరు మా సర్వేలెన్సులో ఉన్నారు. తప్పించుకోలేరు, ఇకమీద మీరు ఏమి చేయడానికి ఉండదు. మీ చుట్టుపక్కల మిమ్మల్ని అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు అంటూ బాధితులను భయపడతారు. మీరు వెంటనే ముంబైకి రావాల్సి ఉంటుంది లేదా డిజిటల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరు కావచ్చు అంటూ బాధితులను ఉక్కిరి బిక్కిరి చేస్తారు. అది నిజమే అని నమ్మిన బాధితులు వెంటనే వీడియో కాన్ఫరెన్స్‌తో అటెండ్ అవుతారు. కాన్ఫరెన్స్‌లో పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న మరో వ్యక్తి డ్రగ్స్ పార్సెల్స్‌ను ఎక్కడికి తరలిస్తున్నారు. సుప్రీంకోర్టు వారెంట్ సహా మీ మీద అరెస్టుకు రంగం సిద్ధం చేసేందుకు అన్ని రకాల డాక్యుమెంట్స్ ను రెడీ చేసామని హెచ్చరిస్తారు. మీరు వీటి నుంచి తప్పించుకోవాలంటే కొంత డబ్బును తమకు పంపించాలని బెదిరిస్తారు. చేసేదేమీ లేక తమతమ అకౌంట్లలో ఉన్న డబ్బులు వారు అడిగినంత సొమ్మును పంపిస్తున్నారు బాధితులు. అంతేకాకుండా ఆ రూమ్‌లో నుంచి మీరు ఎక్కడికి వెళ్లడానికి వీల్లేదు అంటూ, ఈ సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదంటూ హెచ్చరిస్తారు. పొరపాటున బయటికి వెళ్లే ప్రయత్నం చేసినా, మీరు అరెస్ట్ అవ్వడానికి సిద్ధంగా ఉండండి అంటూ ముందస్తు వార్నింగ్ ని కూడా ఇస్తారు. దీంతో బాధితులు చేసేదేమీ లేక ఆ గదిలోనే డిజిటల్ అరెస్ట్ కు గురి అవుతారు. డబ్బంతా కోల్పోయాక తామ మోసపోయామని గ్రహించి చివరకు పోలీసులను ఆశ్రయిస్తున్నారు బాధితులు. ముఖ్యంగా ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగరంలో ఇలాంటి ఘటన వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. రిటైర్డ్ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, చార్టెడ్ అకౌంట్స్ ఈ ఫెడెక్స్ డిజిటల్ అరెస్టులో బాధితులు అని సైబర్ క్రైమ్ పోలీసలు తెలిపారు. ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో నెలకు 300కు పైగా కేసు నమోదు అవుతున్నాయని, ఈ సంవత్సరం రూ. 300 కోట్లకు పైగా డబ్బులు బాధితులు పోగొట్టుకున్నారని సైబర్ క్రైమ్ సీఐ ప్రసాద్ తెలిపారు. ఈ మధ్యకాలంలో నగరానికి చెందిన డాక్టర్‌కు కొరియర్ పేరుతో సైబర్ కేటుగాళ్లు కాల్ చేశారు. అనంతరం విచారణకు హాజరు కాకపోతే అరెస్టుకు రెడీగా ఉండండి అని బెదిరించారు. దీంతో చేసేదేమీలేక తమ దగ్గర మరో ఉపాయం ఉందని డిజిటల్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరైతే సరిపోతుందని సూచించారు. దీంతో బాధితురాలు సైబర్ క్రైమ్ నేరస్థులతో వీడియో గ్రౌండ్ ఫ్రెండ్స్ లో మాట్లాడుతూ విడతల వారీగా దాదాపు కోటి అరవై లక్షల రూపాయలను సైబర్ నేరస్థుల ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ తర్వాత డబ్బులు లేవని చెప్పి తప్పించుకోగలిగారు. అనంతరం తాను మోసపోయానని గ్రహించిన సదరు డాక్టర్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ విధంగా ఒక్కో బాధితుడు రూ. 25 లక్షలు నుంచి మొదలుకుంటే కొన్ని కోట్ల రూపాయల వరకు మోసపోయారని సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ వెల్లడించారు. 2023లో సుమారు ఒక్క హైదరాబాద్ కమీషనర్ పరిధిలో ఉన్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 150 కోట్లకు పైగా బాధితులు డబ్బును కోల్పోతే ఈ సంవత్సరం సుమారుగా రూ. 300 కోట్లకు పైగా డబ్బులను పోగొట్టుకున్నారని పోలీసుల అంచనా వేస్తున్నారు. ఒకవైపు ఫెడెక్స్ మోసాలు, మరోవైపు మనీ లాండరింగ్ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బాధితులు ఎవరైనా అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్లు వచ్చి బెదిరిస్తే, వెంటనే 1930 కి కాల్ చేసి అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తప్పు జరిగి నిర్ధారణ అయితే, అరెస్టు చేయాల్సిన సమయం వస్తే పోలీసులు స్వయంగా వచ్చి అరెస్టు చేస్తారంటున్నారు.

## మేడ్చల్‌లో భారీ అగ్నిప్రమాదం..


### కూలిపోయిన సీసీఐ పత్తి గోదాం

**హైదరాబాద్:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పూడూరు గ్రామంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి నిల్వ చేసిన గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పత్తి గోదాం కావడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. గోదాం పరిసర ప్రాంతమంతా పెద్దఎత్తున పొగలు వ్యాపించాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో గోదాం కుప్పకూలింది. మంటలు చెలరేగిన వెంటనే గమనించిన కార్మికులు వెంటనే బయటకు పరుగులు తీయడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. రూ.కోట్లలో నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనావేస్తున్నారు.

## రక్తపు వాంతులతో కుప్పకూలిన 9వ తరగతి విద్యార్థి..

### కొడుకు మృతిపై తల్లిదండ్రుల అనుమానం!

**కాకతీయ హాస్టల్‌లో విద్యార్థి మృతిపై నిరసనగా..నిజామాబాద్‌లో ఆందోళనకు సిద్ధమయ్యాయి విద్యార్థి సంఘాలు. కాకతీయ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.**



నిజామాబాద్ నగరంలోని కాకతీయ స్కూల్‌లో గుడాల శివజశ్విత్ రెడ్డి(14) అనే తొమ్మిదో తరగతి విద్యార్థి శుక్రవారం(నవంబర్ 29) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. స్వల్ప అస్వస్థతకు గురైన శివజశ్విత్ రక్తపు వాంతులతో కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయాడు. అయితే తల్లిదండ్రులకు అలస్యంగా సమాచారం ఇవ్వడంతో అనుమానం వ్యక్తమైంది. దీంతో తమ కుమారుడి మరణం సహజ మరణం కాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు తల్లిదండ్రులు.తెలంగాణలో విద్యార్థుల కష్టాలపై ఇప్పటికే దుమారం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్‌లో స్టూడెంట్ మృతి కలకలం రేపింది. నిజామాబాద్ కాకతీయ విద్యా సంస్థల హాస్టల్‌లో 9వ తరగతి విద్యార్థి జశ్వంత్ మృతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తల్లిదండ్రులు, బంధువులు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని, మూడ్రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నా.. తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు వ్యవస్థను కించపరిచేలా
# వ్యాక్యాలు చేసిన పేర్ని నాని



**మచిలీపట్నం నవంబర్ 30 సూర్య న్యూస్** ఖాకీ చొక్కా లోపల పసుపు బనియన్ పసుపు డ్రాయర్లు వేసుకుని కూటమి ప్రభుతానికి పోలీసులు తొత్తుల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. గన్నవరంకు చెందిన ఎనిమిది మంది ముద్దాయిలను ఈరోజు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి మెడికల్ చెకప్ కోసం తీసుకురాగా వారికి సంఘీభావం తెలపడానికి వైసిపి కార్యకర్తలు, కార్పోరేటర్లతో సహా ఆసుపత్రికి చేరుకున్న పేర్ని నాని పోలీసులపై, కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పోలీసులు అడ్డగోలుగా వ్యవహరించి తప్పుడు కేసులు బనాయించి అమాయకులను కేసుల్లో ఇరికిస్తున్నారని పేర్ని అన్నారు.

## ట్రేడ్ సెంటర్ బిల్డింగును...
# ప్రారంభించిన ఎంపీ బాల సౌరి



**మచిలీపట్నం నంబరు 30 సూర్య న్యూస్ :** మచిలీపట్నం లోని జూవెలరీ పార్క్ నందు 1.98 లక్షలుతో ట్రేడ్ సెంటర్ బిల్డింగ్ ను సెంకుస్థాపన చేసిన మచిలీపట్నం పార్ల మెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర APSRTC చైర్మన్ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీ శ్రీ కొనకళ్ళ నారాయణ రావు, మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ,బీజేపీ ఇంచార్జ్ సోడిశెట్టి బాలాజీ ,గోల్డ్ ప్రిన్స్ నరసిమహారావు రోల్డ్ గోల్డ్ వ్యాపార ప్రముఖులు వ్యాపారవేత్తల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు
# అవగాహన సదస్సు

**గుంతకల్లు నవంబర్ 30 సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సైబర్ మోసాలు బెదిరింపులు మరియు శిక్ష అనే అంశంపై కళాశాలలో






అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి గుంతకల్లు పట్టణానికి చెందిన అడ్వకేట్ డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి మరియు అడ్వకేట్ బి తిమ్మప్ప , ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంటర్నెట్ టెక్నాలజీ వచ్చిన తరువాత చాలా మంది తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలని దురుద్దేశంతో ఎన్నో విధాలుగా సైబర్ నేరాలకు బెదిరింపులకు మోసపూరితమైన కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. వీరి కారణంగా సమాజంలో ఎంతోమంది సైబర్ నేరగాళ్ల చేతిలో మోసాలకు గురి అయ్యి భారీ ఎత్తున మోసపోతున్నాము అంతేగాక ఈ సైబర్ టెక్నాలజీని ఉపయోగించి సమాజంలో మంచి పేరు కలిగిన వ్యక్తుల మరియు మహిళల వివరాలు సేకరించుకొని బెదిరింపులకు పాల్పడి మోసగిస్తున్నారు. ఈ విధంగా నేరాలకు పాల్పడిన వ్యక్తులకు చట్టం ప్రకారము కఠినమైన శిక్షలు ఉంటాయని తెలియజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు సరియైన అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన అడ్వకేట్ తిమ్మప్ప ప్రసంగిస్తు.... సైబర్ టెక్నాలజీ దుర్వినియోగం ద్వారా సైబర్ నేరగాళ్ల చేసే వివిధ రకాలైన మోసాలను వివరిస్తూ అందుకు తగిన జాగ్రత్తలు ఏ విధంగా తీసుకోవాలో అలాగే బాధితులు చట్టం ప్రకారం చేపట్టవలసిన చర్యలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాలు ఇన్చార్జి అధ్యాపకులు డాక్టర్ ఎస్ పావని మరియు డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కంప్యూటర్ అధ్యాపకులు సీఎం కిషోర్ కుమార్, పి శ్రీనివాసులు మరియు డి శివశంకర్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి పింఛన్ డబ్బులు పంపిణీ చేసిన
# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**బుక్కరాయసముద్రం నవంబర్ 30 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని గౌరయ్య కొట్టాలు కాలనీలో మరియు ఆర్.డి.టి. హై స్కూల్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ





కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్ డబ్బులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బులు పేదలకు ఇవ్వకుండా ఎగరగొట్టిందని విమ ర్శించారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక నెల తీసుకోకపోతే వచ్చే నెలలో 2 నెలలు లేదంటే 3 నెలలు పింఛన్ డబ్బులు ఒకే దఫా ఇవ్వనున్నారు ఆ తర్వాత కూడా తీసుకోకపోతే లబ్ధిదారులు తిరిగి దరఖాస్తు చేస్తే పింఛన్ ను పునరుద్ధరణ చేయడం జరుగుతుందని ఏ లబ్ధిదారులు ఆధారపడకండ ఉండాలని మా ప్రభుత్వం ప్రజల పక్షాన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి, నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి , మండల కన్వీనర్ అశోక్, ఓబుల పతి , రవీంద్ర , బోయ నరేష్, అక్కులప్ప , అన్నేరి కిరణ్ ,జనసేన నాయకుడు సాకే మునీంద్ర, ఎర్రి స్వామి, కామేష్ , మరియు ఎమ్మార్వో పుణ్యవతి , ఎంపీడీవో సల్మాన్ రాజ్ , సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం గోడౌన్ లో పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**పెడన నవంబర్ 30 సూర్య న్యూస్ :** మండలంలో ఆర్ బి కే సెంటర్లను, పెడన మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం గోడౌన్ ను కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం జాయింట్ కలెక్టర్ పెడనమండల పరిధిలోని నందమూరు, బల్లిపర్రు గ్రామాలలో ఆర్బికే కేంద్రాలను పరిశీలించారు. నందమూరి లో 15 131 సంచల ద్వారా 6152 క్వింటాళ్ల ధాన్యం ను మిల్లులకు పంపడం జరిగిందని జెసికి తెలియజేశారు. అలాగే బల్లిపర్రు నుండి 12059 చంచల ద్వారా 5వేల 452 క్వింటాల ధాన్యమును పంపడం జరిగిందన్నారు. సంచులకు ఎటువంటి ఇబ్బంది లేదు కాబట్టి తేమశాతం 24 శాతం ఉన్న ధాన్యాన్నితీసుకోమని జేసీ ఆదేశాలు ఇచ్చారు. ధాన్యాన్ని దగ్గర్లో ఉన్న మిల్లులకు మాత్రమే పంపించమని, దూరంగా



ఉన్న మిల్లులకు పంపవద్దని, ఆదేశాలు ఇచ్చారు. త్వరితగతిన ధాన్యం సేకరణ జరగాలన్నారు . పెడనలోనే మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం గోడౌన్ లో పరిశీలించారు ఎంత ధాన్యాన్ని సేకరించింది ఏఏ మిల్లులకు పంపించింది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెడన చుట్టుపక్కల ఉన్న మిల్లులకు మాత్రమే పంపించాలని, దూరప్రాంతాలకు పంపవద్దని ఆర్బికే సిబ్బందికి మండల వ్యవసాయ అధికారికి తెలియజేశారు. ధాన్యం సేకరణలో ఆన్లైన్ త్వరగా చేయాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కూనప రెడ్డి అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎండి నీరున్నిసా, నందమూరు,బల్లిపర్రు ఆర్.బి కే ఇంచార్జ్ జంగం కీర్తి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను ఆదుకోవాలి

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయండి**

**వరదలతో తారు రోడ్లు మట్టి రోడ్లు గా మారాయి.. రోడ్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి**

**పొలాలలో వరదల వల్ల ఏర్పడిన ఇసుకమేటను తొలగించాలి**






**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్** విజయవాడలో ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ ఇరిగేషన్ కాంపౌండ్ నందు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా మరియు ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుచున్న జిల్లా రివ్యూ కమిటీ మీటింగ్ లో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) తో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు %ఒ"ూా ్రూజ% సభ్యులు %ఒ% టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మరియు ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో గల శాసనసభ్యులు పాల్గొన్నారు ఈ రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గంలో పలు వ్యవసాయ ఎత్తిపోతల పథకాలు దెబ్బతిన్నాయన్నారు రక్షిత మంచినీటి పంపింగ్ స్కీములు వరదల వల్ల పలు సమస్యలు ఏర్పడినట్లు తెలిపారు. వాటిని మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో పలు రోడ్లు వరదల వల్ల తీవ్ర నష్టాన్ని కలిగించాయి అని అన్నారు. తారు రోడ్లు మట్టి రోడ్లుగా మారాయని వివరించారు. ప్రధానంగా మున్నేరు పాలేరు వాగులలో ఉధృతంగా వచ్చిన వరద నీటి కారణంగా సమీపంలోని పంట పొలాలలో ఇసుక మేటలు వేశాయని దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఇసుక మేటను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## శాశ్వత అన్నప్రసాద పథకానికి సినీ నటుడు
# రాజేంద్రప్రసాద్ విరాళం

**శ్రీశైలం(దేవస్థానం) నవంబర్ 30 సూర్య న్యూస్** శ్రీశైల దేవస్థానానికి శనివారం రోజున హైదరాబాద్ కి చెందిన జి.బాబు రాజేంద్రప్రసాద్ సీనియర్ హీరో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే శాశ్వత అన్నదాన పథకానికి రూ. 1,00,200/- లను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేశారు. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందించారు.



## మాల ధరించిన అయ్యప్ప లకు అన్నదానం చేసిన
# టిడిపి నాయకుడు మాలిక్ భాష

**పామిడి నవంబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటు వంటి అయ్యప్ప స్వామి దేవాలయము నందు శనివారం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు మరియు పామిడి పట్టణంలో ఉన్నటువంటి మాల ధరించిన స్వాములు అందరికీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు కొట్ట మాలిక్ ఆధ్వర్యంలో అన్నదానం అందించారు అనంతరం కొట్ట మ్మాలి మాట్లాడుతూ హిందూ ముస్లిం భేదాలు లేకుండా అందరూ సమానంగా కొలిచే దేవుడు హరిహర పుత్రుడు అయ్యప్ప ఎప్పటికీ కులమతాలకు అతీతంగా నడుచుకుంటే మనమందరం ఒకటే అని నిదానదంతో నేను ముస్లిం అయినా మాల ధరించిన వారందరికీ అన్నదానం చేయాలని ఉద్దేశంతోనే అన్నదాన్ని కార్యక్రమం చేశానని మాలికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## పురపాలక సంఘంలో పెరిగిపోతున్న....
# అవినీతి బిల్లులపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పురపాలక సంఘంలో పెరిగిపోతున్న అవినీతి బిల్లులపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీ జున్నీసా కౌన్సిలర్లు వట్టెం మనోహర్ లు మున్సిపాలిటీలో జరుగుతున్న పనులపై వారు పలు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. తుమ్మల మాట్లాడుతూ ఈ మున్సిపల్ కౌన్సిల్ పాలనలో దాదాపు రెండు కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని. వాస్తవంగా జరిగిన పని ఏమీ లేకపోయినా బిల్లులు ఏ విధంగా చెల్లించారు అర్థం కావటం లేదని ప్రశ్నించారు. జెసిబి లకు చెల్లించిన బిల్లు పరిశీలిస్తే రెండు జెసిబిలను కొత్తగా మునిసిపాలిటీ కొనుగోలు చేయవచ్చని అన్నారు అదేవిధంగా పారిశుధ్య విభాగంలో మూలన పడిన యంత్రాలను. వాహనాలను తక్షణమే మరమ్మత్తులు చేయించాలని కోరారు. చైర్మన్ రాఘవేంద్ర సమాధానం ఇస్తూ జెసిబి ల పేరుతో వచ్చే బిల్లులన్నింటిని చెల్లించకుండా నిలిపివేయాలని కమిషనర్ రామ్మోహన్ కు సూచించారు. హాఫి జున్నిసా మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మున్సిపల్ నిధులను కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ర్యాటిపై పేరుతో లక్షలాది రూపాయలను విడుదలవారీగా ప్రతిపాదన చేస్తూ కాంట్రాక్టర్లకు చెల్లించటం సరైనది కాదని ఆరోపించారు. ర్యాటిపై పేరుతో టెండరు పిలవాల్సిన పనులను కూడా పిలవకుండా ఐదు లక్షల లోపు నిబంధనల నామినేషన్ పద్ధతిపై కేటాయించడం సరైంది కాదని. ఇప్పటివరకు ర్యాటిపై వచ్చిన అంశాలను రద్దుచేసి నిబంధనల ప్రకారం అమలు చేయాలని అప్పటి వరకు వీటిపై డీసెంట్ ఇస్తామనిప్రకటించారు. వీరి వాదనకు చైర్మన్ రాఘవేంద్ర కూడా మద్దతు పలికారు. వార్డులలో జరిగే ప్రతి పని సమాచారాన్ని కౌన్సిలర్లకు తెలియజేయాలని అధికారులు ఏకపక్షంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు. నామినేషన్ పద్ధతిపై జరిగే పనులను అత్యవసరంగా ఉన్న వాటికే తప్ప మిగిలిన వాటికి ఉపయోగించవద్దని సూచించారు. కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాట్లాడుతూ






మున్సిపల్ పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని, కౌన్సిలర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదని, ఇంజనీరింగ్ అధికారులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని, ఇలాంటి అధికారులు తమ పనితీరును నెల రోజులలో మెరుగుపరచుకోకపోతే కౌన్సిల్ తగిన నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ రాఘవేంద్రను కోరారు. చైర్మన్ రాఘవేంద్ర సమాధానం ఇస్తూ అధికారులు కొత్తగా వచ్చినందున వారికి కొద్దిగా సమయం ఇవ్వాలని, పరిపాలనా పరంగానే కాకుండా, నిధులను బట్టి పనులను చేయించడం జరుగుతుందని అన్నారు. 31 వ వార్డు కౌన్సిలర్ గింజపల్లి వెంకట్రావు మాట్లాడుతూ తన వార్డులో వీధిలైట్ల తో పాటు రోడ్లు డ్రైన్లు ఏర్పాటులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే మా సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. చైర్మన్ రాఘవేంద్ర సమాధానమిస్తూ తప్పనిసరిగా వచ్చే గ్రాంట్ లో మీ వార్డులో ఉన్న సమస్యలను ప్రాధాన్యతాపరంగా గుర్తించి పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. టిడిపి కౌన్సిలర్ వెంకట్ మాట్లాడుతూ కొత్తగా మున్సిపాలిటీకి వచ్చిన అధికారులపై వైకాపా కౌన్సిలర్ మనోహర్ మాట్లాడిన తీరు సక్రమంగా లేదని, వారు వచ్చిన కొద్ది రోజులలోనే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించారని, బదిలీపై వెళ్లిన గతంలో అధికారులు అనేక అవినీతి అక్రమాలతో నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. సీట్ల గందరగోళం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభంలో గతంలో జనసేన టిడిపి వర్గాలకు వేరువేరు సీట్లు ఉండేవి, అయితే కౌన్సిలర్లలో వైసీపీని వీడి జనసేన టిడిపి పార్టీలలో చేరటంతో మూడు పార్టీలు గ్రూపులుగా ఏర్పడ్డాయి. ఈ సమావేశంలో టిడిపి వర్గం. మరోవైపు జనసేన. వైసిపి సభ్యుల సీట్లు ఏర్పాటు చేయడంతో వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొద్దిసేపు సమావేశాన్ని వాయిదా వేసి కమిషనర్ రామ్మోహన్ చైర్మన్ రాఘవేంద్ర లు చర్చించుకుని,టిడిపి జనసేన సభ్యులందరూ ఒకవైపు,వైసీపీ సభ్యులు మరొకవైపు సీట్లను ఏర్పాటుచేయడంతో సద్దుమణిగింది. పారిశుద్ధ్యం మెరుగుపడింది. కౌన్సిల్ ఏర్పడినప్పటి నుండి పట్టణములో పారిశుద్ధ్యం పై సభ్యులు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే,సానిటరీ ఇన్స్పెక్టర్ గా రాంబాబు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన తర్వాత పట్టణంలో పారిశుధ్యం మెరుగుపడిందని పలువురు సభ్యులు పేర్కొన్నారు. పారిశుద్ధ్యనికి అవసరమైన యంత్రాలు వాహనాలను వెంటనే సమకూర్చాలని కోరారు. ఈ సమావేశంలో డిఈఈ కరీముల్లా,ఏఈ అహమద్ రెవెన్యూ అధికారి శ్రీనాథ్,శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 01 డిసెంబర్, 2024

# ప్రజలులకు ఉచిత ఎక్స్ రే పరీక్షలు

**దేవనకొండ (రూరల్ )నవంబర్ 30సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల, కరివేముల గ్రామాల్లో శనివారం రోజు టి.బి.వ్యాధి నివారణలో భాగంగా నిర్వహించిన



మొబైల్ ఎక్స్ రే క్యాంప్ నందు 102 మందికి ఉచిత ఎక్స్ రే పరీక్షలు చేయడం జరిగినది.ఈ సంధర్బంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక అంటు వ్యాధి అని,ఒకరి నుంచి ఒకరికి దగ్గినప్పుడు తుమ్మి నప్పుడు నీటి తుంపరల ద్వారా వస్తుందని, అలాగే ఈ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం వస్తూ ఉండటం,దగ్గుతో పాటు గళ్ళ పసుపు రంగులో ఉండటం,గళ్లలో రక్తం పడటం,ఆయాసం,ఆకలి లేకపోవడం, చెమటలు పట్టడం,బరువు తగ్గటం లాంటి లక్షణాలు ఉన్న వారంతా తప్పక పరీక్షలు చేయించు కోవాలని,ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి వచ్చిన మొబైల్ వాహనం రేడియో గ్రాఫర్స్ శ్రీనివాసులు ,ఎల్లయ్య ,జిల్లా టి.బి.ప్రోగ్రామ్ మేనేజర్ ఉమాపతి , తెర్నేకల్ పి.హెచ్.సి. హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రంగస్వామి ,టి.బి.సూపర్ వైజర్ వీరన్న ,జీవిత ,మమత ,ఎం.ఎల్.హెచ్.పి. వినీత ,ఆరోగ్యకార్యకర్త హేమలత మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో విజయ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, మిరియాల శిరీష

**కాకినాడ /జగ్గంపేట ఏలేశ్వరం బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్ :** ఏలేశ్వరం లో డాక్టర్ విజయకుమార్ నూతనంగా నిర్మించిన విజయ హాస్పిటల్ ప్రారంభోత్సవం





శనివారం వైభవంగా జరిగింది. ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, మాజీ మంత్రివర్యులు శాసనమండలి అధికార పక్ష నేత ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష హాజరై హాస్పటల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ శాసనసభ్యులు వరపుల సుబ్బారావు, ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలమండ చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల మరణాలపై సమగ్ర దర్యాప్తు చేయాలి

### గిరిజన విద్యార్థుల మరణాలు అరికట్టాలి


### హెల్త్ అసిస్టెంట్ ను నియమించండి

**పాడేరు నవంబర్ 30సూర్య న్యూస్:** గిరిజన విద్యార్థులు మరణాలు నియంత్రణకు సమగ్ర దర్యాప్తు చేసి, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సి.పి.ఎం అల్లూరి



సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి అప్పల నరస రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాడేరులో సి.పి ఎం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఆశలతో స్కూల్ కి చేర్చిన గిరిజన విద్యార్థుల తరుచుగా మృతి చెందుతుండడం వల్ల తల్లిదండ్రులు తీవ్రమైన మానసిక క్షోభకు,ఆందోళనకు గురవుతున్నారనీ, అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఇప్పటికే సుమారు 10 మంది విద్యార్థులు ఈ ఏడాది లో మరణించారనీ. పౌష్టిక ఆహారాన్ని అందించే చర్యలు సక్రమంగా లేదని, వాటిని పర్యవేక్షణ సమర్ధవంతంగా లేదని అన్నారు. చిన్న పాటి జ్వరలకే గిరిజన విద్యార్దులు మృతి చెందుతున్నారని, రక్తహీనత నివారణకు స్కూల్ లో అవగాహన కార్యక్రమాలు చెప్పడం లేదని అన్నారు. అరకు గురుకుల బాలికల పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థిని జన్ని ప్రియాంక అనారోగ్యంతో మృతి చెందారనీ. హుటాహుటిన అరకు ప్రాంతీయ హాస్పిటల్ కు తీసుకెళ్లటంతో డాక్టర్ వైద్యం అందించిన కొద్ది క్షణంలోనే ప్రియాంక చనిపోయిందని మరణ వార్త వినటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అయ్యారనీ. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు చనిపోతున్న సంబంధిత అధికారులు గానీ, ప్రభుత్వ ప్రజాప్రతినిధులు గానీ, ఇప్పటివరకు స్పందించిన పరిస్థితి కనిపించట్లేదాని ఆరోపించారు. తమ పిల్లలు ఎందుకు మృతి చెందరో కూడ తెలియని దుస్థితి తో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియదని, కనీసం పోస్టుమార్టం చేయకుండా మృతదేహాన్నిఅప్పగిస్తు న్నారని అన్నారు. మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు కనీసం నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని, ఆదుకొనే పరిస్థితి లేదని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ ను నియమిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై సి.పి ఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి ఎం పార్టీ మండల కార్యదర్శి ఎల్ సుందరరావు,సీనియర్ నాయకుడు పి. లక్కు పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందే పింక్షన్ల పంపిణీ



**మహానంది నవంబర్ 30 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ఒక్క రోజు ముందే పింక్షన్లను పంపిణీ చేశారు.శ్రీశైలనియోజక వర్గం మహానంది మండలంలో శనివారం వృదులకు, వికలాంగులకు, ఒంటరి మహిళల కు సచివాలయ ఉద్యోగులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గంగిశెట్టి మల్లికార్జున, రామచంద్రుడు, పటాల శ్రీనివాసులు, కైలాష్, కిట్టు, దొమ్మరి శ్రీను, తదితరులు పాల్గొని పింక్షన్లను పంపిణీ చేశారు .1వ తారికు ఆదివారం సెలవు దినం కావడంతో ముందుగానే పంపిణీ చేసినట్లు నాయకులు తెలిపారు.

# ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

**మచిలీపట్నం నవంబర్ 30 సూర్య న్యూస్ :** పేద ప్రజల పక్షాన నిలబడి వారి ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, మాటమీద నిలబడే మంచి ప్రభుత్వమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.శనివారం ఉదయం మచిలీపట్నం నగరంలోని 46 వ డివిజన్ నారాయణపురం కోదండ రామాలయం వద్ద రాష్ట్ర మంత్రివర్యులు కొలు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిలతో కలిసి పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. మంత్రివర్యులు పింఛన్దారులతో మమేకమై వారి యోగక్షేమాలను ఎంతో ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. పింఛన్దారులు కూడా ఎంతో అభిమానంగా మంత్రితో ముచ్చటించారు. తొలుత ఆ వీధిలో శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి వారు పూజలుచేసి టెంకాయలు కొట్టారు.అనంతరం వారు శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పనిచేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. జూన్ నెలలో ప్రభుత్వం వచ్చినప్పటికీ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి ఏప్రిల్,మే, జూన్ నెలలో పెంచిన వేయి రూపాయల పింఛను కలుపుకొని మొత్తం 7 వేల రూపాయలు జూలైలో అందజేసిన కూటమి ప్రభుత్వం అన్నారు.వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు 4వేల రూపాయలు చొప్పున, దివ్యాంగులకు 6000 రూపాయలకు , మూత్రపిండం, ఎయిడ్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 10వేల రూపాయలు చొప్పున, నూరు శాతం అంగవైకల్యంతో మంచానికే పరిమితమైన దివ్యాంగులకు 15 వేల రూపాయలు



చొప్పున పింఛనును అందజేస్తున్నామన్నారు.డిసెంబర్ ఒకటో తేదీన సెలవు దినం కావడంతో పింఛను లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకరోజు ముందుగానే శనివారం పింఛన్లను పంపిణీ చేయాలని నిర్ణయించారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా శనివారం తెల్లవారుజాము నుండే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలైందని, 64 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఉదయం పది గంటల సమయానికి 80% పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు అదేవిధంగా జిల్లాలో 2.70 లక్షల మందికి 80 శాతం పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని మచిలీపట్నం నియోజకవర్గంలో సుమారు 30,500 మందికి పింఛన్లు 78% మేరకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఎక్కడ అమలులో లేని విధంగా అత్యధికంగా నెలకు 4 వేల రూపాయల పింఛను ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని, ఆ ఘనత మన రాష్ట్రానికి దక్కింది అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని, సూపర్ సిక్స్ లో భాగంగా దీపావళి నాడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. అలాగే రైతుల ఇబ్బందులను తీర్చే విధంగా డబ్బులు అందజేస్తున్నా అన్ని విధాల ఆదుకుంటూ ఉందన్నారు.ఈ విషయం ప్రజలందరూ అర్థం చేసుకోవాలన్నారు.అలాగే అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజల ఆకలిని తీరుస్తున్నామన్నారు. పింఛను లబ్ధిదారులు వరుసగా రెండు నెలలు పింఛను ఏదో కొన్ని కారణాల వలన తీసుకోకపోయినప్పటికీ ఆ పించను రద్దు కాదని, మూడవ నెలలో మొత్తం మూడు నెలల పింఛను లబ్ధిదారులు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని చెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలను ఎంతగానో ఆదుకుంటుందన్నారు.పేదలు పింఛన్ కోసం కార్యాలయం కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వారి ఇంటి వద్దకే పింఛను అందించే బృహత్తర కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు.మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సామాజిక భద్రత పింఛన్లు అందజేస్తుందన్నారు. దాదాపు 60 లక్షల మందికి పైబడి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ విధంగా పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమే అని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు.వేలకోట్ల రూపాయల భారం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ శక్తి వంచన లేకుండా సూపర్ సిక్స్ లోని పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు.దీపావళి నాడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, 46 వ వార్డు సచివాలయ కార్యదర్శులు డాక్టర్ శివమణి,శిరీష, రాజేంద్ర శ్రీనివాసరావు స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ తదితర అధికారులు, అనధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఈ అవార్డు ఎంతో బాధ్యతనిచ్చింది : డాక్టర్ వీర్రాజు

**కాకినాడ బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్ :** రాష్ట్రస్థాయిలో 2023-24 సంవత్సరానికి టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ సంస్థ మొత్తం వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్, వైద్యుల






వారి ప్రతిభ గుర్తించి అందించే టైమ్స్ హెల్త్ ఎక్సెలెంట్ అవార్డ్ అందుకోవడం తనకు ఎంతగానో బాధ్యతలను పెంచిందని డాక్టర్ బిహెచ్ పిఎస్ వీర్రాజు పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ పార్క్ హయాత్ హోటల్లో నిర్వ హించిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా వీర్రాజు అందుకున్నారు. ఈ సందర్బంగా శనివారం నాగమల్లి తోట సెంటర్లో ఉన్న టీం హాస్పిటల్లో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ అవార్డ్ అందుకోవడం కన్నా తమ ఆసుపత్రుల్లో వైద్యం అందుకుని ఆరోగ్యవంతులుగా వారి వారి ఇళ్లకు వెళ్లడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ అవార్డ్ సూర్య గ్లోబల్ ఆసుపత్రి, టీం ఆసుపత్రిలలో తాను పడిన కష్టానికి ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డు అందుకున్న బాధ్యతతో నిరంతరం ప్రజలకు దగ్గరగా ఉండి సేవలందించస్తానని డాక్టర్ వీర్రాజు తెలిపారు.

## కామేశ్వరి అమ్మవారికి స్వర్ణ కంఠాభరణము విరాళం

**మహానంది నవంబర్ 30సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం మహానంది దేవస్థానం వేదపండితులు నాగేశ్వరశర్మ, శ్యామలస్వర్ణ కంఠాభరణమును దంపతులు,శాంతారాం




భట్ తారాభట్ దంపతులు శ్రీశైలం దేవస్థానం వేదపండితులు చెందూ రి జ్యోతి స్వరూప్, భావనా కృష్ణ చైతన్య దంపతులు శ్రీ కామేశ్వరీ అమ్మవారికి 41 గ్రాముల స్వర్ణ కంఠాభరణమును ఆలయ కార్య నిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు రవిశంకర్ అవధాని, దేవస్థానం ఏఈఓ మధు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ని తనిఖీ చేసిన, జడ్పీ డిప్యూటీ సీఈఓ



**వేములపల్లి నవంబర్30 సూర్య న్యూస్ :** వేములపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ని జెడ్పి డిప్యూటీ సీఈవో శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదులను వంటశాలను స్టోర్ రూమ్ నీ తనిఖీ చేశారు. ల్యాబ్ కంప్యూటర్ పిల్లలకు అందిస్తున్న శిక్షణ తరగతులలో అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ ప్రొవిజన్స్ ను పరిశీలించారు. నాణ్యమైన భోజనం బియ్యం ముడి సరుకులు నాణ్యమైనవి అందించాలి అలాగే పరిసరాల పరిశుభ్రత విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు. భోజనం రోజువారి మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు, పాఠశాల నిర్వహణలో కానీ భోజన ఏర్పాట్లలో కానీ ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో వేములపల్లిఎస్సై,ఎంపిడిఓ, సంబధిత అధికారులు ఉన్నారు.

## అత్యవసర రక్తదాత,ప్రాణదాత తూములూరి అశోక్

**జగ్గయ్యపేట నవంబర్ 30 సూర్యన్యూస్** పట్టణంలోని యోగిరాం హాస్పిటల్లో వైద్యం పొందుతున్న ఓ మహిళ పేషెంట్కు అత్యవసర రక్త అవసరం ఏర్పడింది.ఈ సమాచారం



తెలుసుకున్న తుములూరి అశోక్ వెంటనే స్పందించి 20 కిమీ దూరంలో ఉన్న కోదాడ తిరుమల ల్యాబ్కి వెళ్లి రక్తదానం చేశారు. ఈ సహాయంతో పేషెంట్కు సమయాన సకాలంలో చికిత్స అందించింది.అశోక్ మాట్లాడుతూ, “జగ్గయ్యపేట నియోజక వర్గంలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం” అని బాధను వ్యక్తం చేశారు.అశోక్ టీడీపీ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా, నాయకుడిగా విశేష సేవలంది స్తున్నారని స్థానికులు ప్రశంసించారు.ప్రమాద సమయంలో ఆయన చేసే సహాయం ప్రశంసనీయమైనదని పలువురు అభినందనలు తెలియజేశారు.

# కురిసిన వర్షం వురుకులు పరుగులు పెట్టిన రైతులు

### ధాన్యపు రాశులపై పరదాలు తప్పి కాపాడుకో నే ప్రయత్నంలో రైతులు

### రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని వేడుకుంటున్న రైతులు







**కృష్ణా బ్యూరో నవంబర్ 30సూర్య న్యూస్ :** ఒక్కసారిగా ఆకాశంలో మార్పులు చెంది ఆకస్మిక వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందడంతో పాటు ఉరుకులు పరుగులు పెట్టారు ఆరుగాలం కష్టం పండించిన పంట చేతికి అందే సమయంలో ప్రతి సంవత్సరం ప్రకృతి కన్నెర్ర చేయడం రైతులకు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది.రైతులు ప్రతి సంవత్సరం జరుగుతున్న నష్టాలతో ఏకంగా వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.ఈ నేపథ్యంలో కొన్ని ప్రాంతాలలో వ్యవసాయానికి నోచుకోక పంట పొలాలు బీడుగా మారాయి. రైతులు సకాలంలో సాగునీరు అందిన అందకపోయినా అష్ట కష్టాలు పడి పంటలు పండించగా ఆ పంట అందే సమయంలో ఏదో ఒక రూపంలో ప్రకృతి కన్నేర చేయడంతో రైతులు కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది దీంతో రైతులు అధిక శాతం మంది వారి పొలాలను కౌలుకి ఇచ్చి వ్యవసాయానికి దూరమయ్యారు. కానీ కౌలు రైతులు కష్టించి పండించిన ఫలితం లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఈ సంవత్సరం వ్యవసాయం ఆశాజనకంగా ఉందని రైతులు ఆశాభావంతో ఉండగా వరి కోతలు నవంబర్ నెలలో వర్షాలు కురుస్తాయని రైతులు భావించి అధిక శాతం మంది రైతులు యంత్రాల సహాయముతో పంట నన్నూర్చి రోడ్లపై జాతీయ రహదారిపై రాశులుగా పోసి ఆరబెట్టారు కానీ అకస్మాత్తుగా వర్షం కొరవడంతో ఎక్కడ పంట తడిసి దెబ్బతింటుందోనని రైతులు ధాన్యపు రాశులపై పరదాలు కప్పి కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు.ఇదేలా ఉండగా ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెపుతున్నారు. ధాన్యం రాశుల వద్దే రైతులు పడిగాపులు పడుతున్నారు ఒకవేళ ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించిన అక్కడ మిల్లుల యజమానులు ధాన్యాన్ని తీసుకోకపోవడంతో రాత్రులు పగలు మిల్లులు వద్దే రైతులు అడికాపులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వృద్ధులకు అండగా ఉన్నది...
# కూటమి ప్రభుత్వమే

**ఫించన్ వ్యవస్థ తీసుకొచ్చింది తెలుగుదేశం**

**రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు నవంబర్ 30సూర్య న్యూస్:** హుకుంపేట మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ అరకు




పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొని పింఛను దారులకు పింఛన్ పంపిణీ చేశారు . వృద్ధులకు అండగా ఉన్నది కూటమి ప్రభుత్వమేనని ఫించన్ వ్యవస్థ తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ,నెల మొదటి రోజే పింఛను అందుతుందంటే కేవలం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. నెలలో ఒకటవ తారీకున సెలవు ఉంటే ముందు రోజే ఇవ్వడం అనేది గొప్పవిషయమని అందులో భాగంగా నే ముందు రోజే 30వ తారీకు పింఛను పంపిణీ చేసిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానికె దక్కుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తోపాటు మండల అధ్యక్షులు కొర్ర. తులసిరావు, ప్రధాన కార్యదర్శి సిర్గం .సూర్యకాంతం, బాకూరు సర్పంచ్ బాకూరు. వెంకటరమణ రాజు,దారెలా సర్పంచ్ పాంగి. పాండురంగ్ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల. సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ. శశి భూషణం నాయుడు, ఎంపీటీసీ కొమ్మ. రమదేవి, మాజీ సర్పంచ్ పెల్లమల. రామలింగం, కామేష్,టీడీపీ నాయకులు కర్జ అచ్చిబాబు మురళి తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి అమెరికా పారిశ్రామిక వేత్తలకు వారధిగా
# ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**ఐదు సంవత్సరాలలో ఉదయగిరిని అగ్రగామిగా నిలుపుటకు అండగా ఉంటా..!**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి హామీ..!**

**ఉదయగిరి నవంబర్ 30 సూర్య న్యూస్** అమెరికా పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారధిగా నిలుస్తున్నారు. అమెరికా



పారిశ్రామిక వేత్తలతో ఉన్న సంబంధాలను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అనుసంధానం చేస్తూ, రాష్ట్రం లో పారిశ్రామిక రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నందు అమెరికా పారిశ్రామిక వేత్తలైన విమల్ కుమార్ కొలప్ప శ్రీ సాయి కిరణ్ కొలవెన్నులను పరిచయం చేశారు. ఎన్నారై పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తొలి ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఆగ్రో ఫామ్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేస్తున్న ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందిస్తూ, మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుటకు అండగా ఉంటానంటూ భరోసానిచ్చారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేస్తున్న కృషిని రాష్ట్ర ప్రతినిధులతో పాటు ఉదయగిరి ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

## మేజర్ పంచాయతీ సర్పంచ్ ఉషరాణి ఆధ్వర్యంలో ఫించన్లు పంపిణీ

**పాడేరు నవంబర్ 30సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తారీకున పంపిణీ చేయాల్సిన ఫించన్ కార్యక్రమాన్ని



మరుసటి రోజు ఆదివారం కావడంతో ముందు రోజె అనగా 30వ తారీఖుకె పంపిణీ చేయాలనీ ఆదేశాలు జారీ చేయడంతో ఆదేశాల మేరకు శనివారం పాడేరు పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి.ఉషారాణి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో వితంతు, వృదాప్య, ఇతరేతర పింఛన్ల లబ్ది దారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమెమీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్రం అప్పుల విభిలో ఉన్నపటికీ పింఛన్లు మాత్రం అనుకొన్న సమయానికి పంపిణీ చేసి వృదుల అవసరాలు తీర్చడానికి నిత్యం కృషి చేస్తుందనీ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు కూడా అనుకొన్న సమయానికి జీతాలు చెల్లించేందుకు కార్యాచరణ ప్రణాళిక చేయడం సంతోసమని, ఫించన్ దారుల తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి. సుబ్బారావు, ఈవోపీఆర్డి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని లో మాలల ఆత్మీయ సమ్మేళన సభ

**ప్రొద్దుటూరు నవంబర్ 30 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం లో మాలల ఆత్మీయ సమ్మేళన సభకు హాజరైన ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్




ఈ సందర్భంగా మాట్లాడుతూ మాలలంతా ఏకమై ఒక తాటి మీదకు వచ్చి లక్షలాదిమందితో సమావేశం పెట్టి ఎస్సీ వర్గీకరణను తిప్పికొట్టే దిశగా మనం పోరాడాలని మాల జాతీయ అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు విజ్ఞప్తి చేస్తున్నానని తెలపడం జరిగింది అనంతరం శాలువాలు కప్పి పూలమాలల్లో వేసి సత్కరించిన ఆదోని ఆర్గనైజేషన్ యూనిట్ ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు జీవీ హర్ష కుమార్ మాల మహానాడు సీనియర్ నాయకులు మంగరాజు, పివి రావు బామ్మర్ది పండు అశోక్ కుమార్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య మనవడు దామోదరం రాధాకృష్ణ, మరియు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా నుంచి రాయలసీమ అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు జె.దీపక్, కొండలరావు పాల్గొన్నారు.

## జిల్లాలోని 2,40,330 పింఛనుదార్లకు...
# రూ.102.55 కోట్ల రూపాయల పంపిణీ

**డిసెంబర్ 1 వ తేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం**

**లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్**

**కర్నూలు నవంబర్ 30 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2 లక్షల 40 వేల



330 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.102.55 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం ఉదయం నగరంలోని జొహరాపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అచ్చమ్మ, లచ్చమ్మ లకు వృద్ధాప్య పెన్షన్, ప్రమీలమ్మ కు వితంతువు పెన్షన్, జ్యోతి కి ఒంటరి మహిళ పెన్షన్లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 1 వ తేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు... %చీ=% భరోసా పింఛను పథకం ద్వారా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.. ఈ మార్గదర్శకాల ప్రకారం పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యాజమాని మరణిస్తే వెంటనే అతని భార్యకు వితంతు పింఛను మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ



యజమాని మరణించిన వెంటనే అందుకు సంబంధించి తగిన డాక్యుమెంట్లు అప్లోడ్ చేస్తే, తదుపరి నెలలో అతని భార్యకు పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. ఈ ఉత్తర్వులు 01.11.2024 తేదీ తర్వాత మరణించిన వారికి మాత్రమే వర్తిస్తాయని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు..అలాగే నూతన మార్గదర్శకాల ప్రకారం మొదటి నెలలో పెన్షన్ తీసుకోకపోయినా, 2వ నెలలో రెండు నెలల పెన్షన్ మొత్తాన్ని కలిపి ఇస్తారని, ఒకవేళ రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా, మూడవ నెలలో మూడు నెలల పెన్షన్ మొత్తం కలిపి ఒకేసారి అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో కర్నూలు జిల్లా వరుసగా 4 సార్లు విజయవంతంగా మొదటి స్థానంలో నిలిచిందని, ఈ సారి కూడా జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా పెన్షన్ పంపిణీ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్



నగరంలోని జొహరాపురంలో కె.సి. కెనాల్ ప్రాంతాన్ని, డంప్ యార్డ్ ను పరిశీలించారు.. కె.సి. కెనాల్ లో పొరపాటున జారీ పడకుండా కంచెలు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..డంప్ యార్డ్ ను శుభ్రంచేయించాలనిసూచించారు..జొహరాపురం నుండి వెంకాయపల్లె వరకు 3 కిలోమీటర్ల రోడ్డు వేయించాలన్నారు..రోడ్లను శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ..జొహరాపురం ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డిఆర్డిఎ పిడి శివ నాగలీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**రాయదుర్గం నవంబర్ 30 సూర్య న్యూస్** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు, శనివారం రాయదుర్గం మండలంలోని 74




ఉడేగోళం గ్రామంలో ఉన్న ప్రభుత్వ కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రఘురామమూర్తి మాట్లాడుతూ, రేపటినుండి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకోవడం చాలా సంతోషం అన్నారు, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు, ఎయిడ్స్ రాకుండా కారణాలు తెలుసుకోని జాగ్రత్తలు పాటించాలని వివాహానికి ముందు లైంగిక విద్యార్థిని విద్యార్థులకు తెలియపరిచారు, సరైన మార్గంలో ఉండాలని అదే సందర్భంలో ఎయిడ్స్ గురించి ప్రజల్లో అవగాహన తెలుసుకోవాలనినారు, ఎయిడ్స్ రహిత భారత సమాజంలో భాగ్యస్వాములు కావాలని ఆయన కోరారు, ఎన్సిసి సిటీ ఓ కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులకు పరిశుభ్రతకి ప్రాధాన్యం ఇవ్వాలని ఎయిడ్స్ వ్యాధి అంటువాది కాదని అంటించుకునే వ్యాధి అని ఎయిడ్స్ కి మందులేని నివారణ ఒక్కటి మార్గమని ఇలాంటి జబ్బు పట్ల అత్యసంతా జాగ్రత్తగా ఉండాలంటూ ఆయన తెలియజేశారు, ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందించి ప్రధానం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ జి కొండంటారాములు శ్రీ దొడ్డ నాగప్ప రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ బి పాలరాజు అధ్యాపకులు డా లక్ష్మీనారాయణ, బాబు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ సాధారణమే

**శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు**

**పాడేరు నవంబర్ 30సూర్య న్యూస్:** ఉపాధ్యాయులు పలాసి క్రిష్ణారావు పదవీ విరమణ వేడుకల్లో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు హాజరై క్రిష్ణా రావు దంపతులకు పుష్ప






గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేసి పదవీ విరమణ అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన కార్యక్ర మానికి ఉద్దేశించి శాసన సభ్యులు మాట్లా డుతూ... కృష్ణారావు ఉపాధ్యా యుడు వృత్తిలో 39 ఏళ్లుగా కొనసాగి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన అందించి ఆయన దగ్గర విద్యాబోధన అందుకుని చాలా మంది వివిధ కేటగిరిలో ఉద్యోగాలు పొంది వారి ద్వారా ప్రశంసలు అందుకున్నారనీ అదే విధంగా ఒక వైపు ఉపాధ్యాయునిగా కొనసాగుతూ గిరిజనుల సమస్యలు పట్ల గిరిజన హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి సంఘాలకు వెన్నుముక్కల ఉండి పోరాటాలు చేసిందుకు గిరిజన ప్రాంత ప్రజలు తరుపున శుభ అభినందనలుతెలియజేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబి ఎమ్మెల్సీ డా"కుంభ రవిబాబు అరకు శాసన సభ్యులు, రేగం మత్స్య లింగం మాజీ మంత్రి వర్యులు, పసుపులేటి బాలరాజు మాజీ శాసన సభ్యురాలు, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాజీ మంత్రి వర్యులు, మత్స్యరాస మణి కుమారి, మరియు అధికారులు గిరిజన సంఘల మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొవడం సంతోషమని ఆనందం వ్యక్తం చేశారు.

# వక్ఫ్, దేవాదాయ భూములను ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాలి

**వక్ఫ్, దేవాదాయ భూములపై సర్వే చేసి ప్రస్తుత పరిస్థితిపై నివేదికలు ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబర్ 30 సూర్య న్యూస్** వక్ఫ్, దేవాదాయ భూములు ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి తొలి సమావేశాన్ని నిర్వహించు కుంటున్నా మన్నారు.. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు చేసి, అన్ని వక్ఫ్ , దేవాదాయ భూములను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..వక్ఫ్, దేవాదాయ భూములను సర్వే నంబర్ వారీగా తనిఖీ చేసి, ఆక్రమణలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏంటి అని రికార్డ్ చేసి నివేదికను 10 రోజుల్లోపు తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు... 15 రోజులకు ఒకసారి జిల్లా కమిటీ సమావేశం అయి, ఆక్రమణలపై తీసుకున్న చర్యలపై సమీక్షిస్తామని కలెక్టర్ తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో వక్ఫ్, దేవాదాయ భూములపై దృష్టి సారించాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు..పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆక్రమణలకు గురికాకుండా చూడాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చిందని కలెక్టర్ తెలిపారు.వక్ఫ్, దేవాదాయ భూములకి



సంబంధించిన సర్వే నంబర్ ల పూర్తి వివరాలను మండల,డివిజన్ వారీగా తయారుచేసి సబ్ కలెక్టర్, ఆర్డీఓ లకు అందచేయాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు.వక్ఫ్, దేవాదాయ భూముల ఆక్రమణలకు సంబంధించి పోలీస్ శాఖ వెంటనే స్పందించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు..ఇందుకు సంబంధించి కేసులు ఏమైనా నమోదు అయ్యాయా? అని వెరిఫై చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు..వక్ఫ్, దేవాదాయ భూముల ఆక్రమణలకు సంబంధించి కలెక్టరేట్, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మైనార్టీ వెల్ఫేర్,పోలీస్, ఎండోమెంట్ శాఖల వద్ద ఉన్న గ్రీవెన్స్ లు అన్నీ ఒక చోటకు చేర్చి వాటి మీద చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వక్ఫ్, దేవాదాయ భూముల సర్వే కోసం ఒక యాప్ ను రూపొందించాలని కలెక్టర్ డి ఆర్వో ను ఆదేశించారు..సర్వే నంబర్లు, తనిఖీ వివరాలు, ఆక్రమణల వివరాలు, ప్రస్తుత పరిస్థితి, ఫొటోగ్రాఫ్




ల అప్లోడ్ వంటి వివరాలతో యాప్ ను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.భూములను రిజిస్ట్రేషన్ చేసే సమయంలో నియమ నిబంధనలు పాటించకుండా పొరపాట్లు చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను హెచ్చరించారు..భవన నిర్మాణాలకు అనుమతుల విషయంలోనూ నియమ నిబంధనలను పాటించాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, ఆన్లైన్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్,ఆర్డీవోలు,మునిసిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 01 డిసెంబర్, 2024

# భక్తజన సందోహం

**కామేశ్వరి అమ్మవారికి లక్ష కుంకుమార్చన**

**పూర్ణాహుతితో ముగిసిన కార్తీక ఉత్సవాలు**

**నంద్యాల నవంబర్ 30 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో శనివారం కామేశ్వరి అమ్మవారి కి లక్ష కుంకుమార్చన వైభవంగా జరిగింది. నంద్యాల కు చెందిన డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు ఉదయం నుంచి అమ్మవారికి లక్ష కుంకుమార్చన, వేద శాస్త్ర సమర్పణము, మీరజన మంత్రపుష్పం నిర్వహించారు. కార్తీక మాసం అమావాస్య సందర్భంగా శనివారం మహానంది ఆలయం భక్తులతో సందడిగా కనిపించింది. మీకో జామున ప్రారంభమైన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానంది ఈశ్వర స్వామి దర్శనం రాత్రి వరకు నిర్విరామం గా కొనసాగింది. భక్తుల మధ్య అనుగుణంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు దర్శనం కొనసాగింది భక్తులు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. ఆర్జితసేవా టికెట్లు, ప్రసాదాల విక్రయాలు, వసతి గృహాలు తదితర విభాగల ద్వారా ఒకేరోజు ఆలయానికి సుమారు లక్షల వరకు ఆదాయం సమకూరినట్లు సమాచారం.







**పూర్ణాహుతితో ముగిసిన కార్తీక ఉత్సవాలు:-** మహానందిలో నెలరోజుపాటు జరిగిన కార్తీక మాసోత్సవాలు ముంచాయి. ఈ మేరకు స్థానిక యాగశాలలో మహా పూర్ణాహుతి పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి స్థానిక అలంకార మండపంలో శ్రీ గంగా కామేశ్వరి సహిత మహానంది ఈశ్వర స్వామి వార్లకు శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ మధు, శశిధర్ రెడ్డి, మల్లయ్య, ఆర్ఎస్ శ్రీనివాసులు, సుబ్బారెడ్డి , వెంకటేశ్వరి, ఆలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ మాఫియా పై ఉక్కు పాదం మొదలు..!

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్** నందిగామ రేషన్ మాఫియా పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉక్కు పాదం మొదలైందని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆనంద హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో రేపు అనగా డిసెంబర్ ఒకటో తేదీన నందిగామ రెవెన్యూ డివిజన్ లోని అన్ని రేషన్ షాపుల దగ్గర మీడియా ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు మాటు వేసి ఎవరైతే రేషన్ బియ్యాన్ని కొంటున్నారో వారి పైన చర్యలు తీసుకునే విధంగా తమ వంతు బాధ్యతగా ఫోటోలు వీడియోల సహాయంతో నందిగామ ఆర్డిఓ కి తాసిల్దార్ కి చేరవేయవలసిందిగా కోరుకుంటున్నామ అలాగే సామాన్య ప్రజలు సైతం విద్యార్థులు సైతం తమ దృష్టికి వచ్చిన రేషన్ బియ్యాన్ని అమ్మేవారు కానీ కొనేవారు కానీలి ఉంటే ఒక వీడియో కానీ ఫోటో గాని తీసి సంబంధించిన వివరాలను 6304388766 ఈ ఫోన్ నెంబర్ కు పంపిస్తే వాటిని ఆర్డిఓ కి తాసిల్దార్ కి పంపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాము.

## గుండెపోటుతో వీఆర్వో మృతి



**జగ్గయ్యపేట నవంబర్30 సూర్యన్యూస్** పెనుగంచిప్రోలు మండలం తోటచెర్ల గ్రామంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న నరసింహారావు శనివారం గుండె పోటుతో మృతి చెందాడు.శనివారం ఉదయం నుంచి తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉండగా నరసింహారావుకు హార్ట్ స్ట్రోక్ వచ్చింది. 108 సహాయంతో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి కార్యాలయం సిబ్బంది తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు నందిగామ ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు.

### వేదాద్రి నారసింహుని దర్శించుకున్న

## దేవాదాయ శాఖ కమిషనర్



**జగ్గయ్యపేట నవంబర్30 సూర్యన్యూస్ :** మండలంలోని వేదాద్రి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ దర్శించుకున్నారు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు.స్వామి వారి దర్శనం చేసుకుని కమీషనర్ పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేసారు.దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కనూరి సురేష్ ,కేవీపీ కంపెనీ ప్రతినిధి పాటిబండ్ల రాంప్రసాద్, సూపరింటెండెంట్ రత్నాకర్ ,ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతాంగాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలి

**ఏపీ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ నవంబర్ 30సూర్య న్యూస్ :** గతంలో సంభవించిన అధిక వర్షాలు వరదల కారణంగా నందిగామ నియోజకవర్గంలో అన్నదాతలు పూర్తిగా నష్టపోయారని, వారిని తక్షణమే ఆదుకోవాలని ఏపీ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శనివారం నాడు విజయవాడ జలవనరుల శాఖ కార్యాలయం రైతు శిక్షణ కేంద్రం భవనంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశం (డీఆర్సీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో సంభవించిన విపత్తుతో మునేరు వరదతో నందిగామ నియోజకవర్గంలో పంటపొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతంగం తీవ్ర నష్టాల పాలయ్యారని తెలిపారు. కొందరికి ఇళ్లు దెబ్బతిన నష్టపరిహారం అందాల్సిన వారికి పరిహారం అందజేయాలని కోరారు. ప్రత్యేకించి దెబ్బతిన్న ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేసి రైతులకు వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కలక్టర్ లక్ష్మీషా మరియు ఎన్టీఆర్ జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం

**స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ద్వారా బాధితులకు సర్జరీలు, కీమోథెరపీ సేవలు : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబరు 30 సూర్య న్యూస్ :** క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం అని, జిల్లాలో ఏర్పాటు చేసిన స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కర్నూలు వైద్య కళాశాలలో నిర్వహించిన స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ తొలి సదస్సులో ప్రివెంటివ్ ఆంకాలజీ మరియు ప్యాలియేటివ్ కేర్ అన్న అంశంపై జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కర్నూలు జిల్లాలో ఏర్పాటు కావడం చాలా గర్వకారణం అన్నారు. రాష్ట్ర క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తొలి వార్షిక సదస్సు క్యాన్సర్ నివారణ, చికిత్సా విధానాలు, నూతన ఆవిష్కరణలను తెలియజేసే గొప్ప వేదికగా నిలిచిందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. క్యాన్సర్ పై రీసెర్చ్, నివారణ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని, కర్నూలు వైద్య కళాశాల వైద్య విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి నివారణ చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ద్వారా సర్జరీలు, కీమోథెరపీ వైద్య సేవలను అందించేందుకు సుమారు రూ.30 కోట్ల వ్యయంతో కూడుకున్న వైద్య పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా తన దృష్టికి తీసుకొని వస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీకృష్ణ ప్రకాష్ తన స్వాగత ఉపన్యాసంలో మాట్లాడుతూ....ఈ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందుతాయని తెలియజేశారు. కర్నూలు పట్టణంలో ఉన్న ట్రిపుల్ ఐటీ డి ఎమ్ వతో అవగాహన ఒప్పందం కుదిరిందని,వారి సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి మెరుగైన వైద్య సేవలందించేలా కృషి చేస్తామని తెలిపారు. ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ కె.గురుమూర్తి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మరి ద్వారా తన తల్లి,తండ్రులు మరణించడం జరిగిందని తెలుపుతూ తన సోదరుడు కూడా అమెరికాలో క్యాన్సర్ వ్యాధిపై రీసెర్చ్ చేస్తూ ఉన్నారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసిన పంట ఉత్పత్తులను సేవించడం ద్వారా ఆరోగ్యం ఉంటుందన్నారు. 70 శాతం మేరకు క్యాన్సర్ వ్యాధులను సరైన సమయంలో గుర్తిస్తే వాటిని నివారణ చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కర్నూలు జిల్లాలోని క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అన్ని హంగులతో, పూర్తి వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలోనే నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రివెన్షన్ టు పాలియేటివ్ ఇన్ అంకాలజీ అనే అంశంపై అన్ని విభాగాల వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్యాన్సర్ బాధితులకు ఔట్ పేషెంట్ బయాప్సీ కూడా చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా కృతిమ మేధస్సు ఏఐ టూల్స్ ద్వారా క్యాన్సర్ ను పూర్తి స్థాయిలో గుర్తించి వాటిని నివారణకు సహకరించాలని ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ ను ఆసుపత్రి సూపరింటెండెంట్ కోరారు.వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డా.చిట్టి నర్సమ్మ మాట్లాడుతూ క్యాన్సర్ పై సెమినార్ నిర్వహించడం చాలా మంచి విషయమని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజం కొరకు వైద్య పరీక్షలు ఎల్లప్పుడూ మంచి చేస్తాయని తెలిపారు. కలుషిత ఆహారం, నీరు, గాలి వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలున్నాయని, వీటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని తెలి పారు. కెనడా నుండి వచ్చిన టూవరల్డ్ క్యాన్సర్ కోఆర్డినేషన్ డైరెక్టర్ , డాక్టర్ సైమన్ సట్‌క్లిఫ్ మాట్లాడుతూ క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తించి నివారించుకోవడం ఉత్తమమని, టూవరల్డ్ క్యాన్సర్ కొలాబరేషన్ ప్రతినిధులు ఇక్కడి విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తారని తెలియజేశారు.అంతకుముందు కార్యక్రమానికి హాజరైన అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కెనడా దేశ టూవరల్డ్ క్యాన్సర్ కొలాబరేషన్ ప్రతినిధులు డా.గిల్లియన్ ఫైల్స్, డా.మేరియాన్ మోర్గాన్డా లు మరియు డాక్టర్ గాయత్రి పలాట్ , వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.










### షూటింగ్ బాల్ క్రీడాభివృద్ధికి

## తన వంతు సహాయం అందిస్తా

**ప్రముఖ న్యాయవాది జి. శ్రీధర్ రెడ్డి**

**కర్నూలు నవంబర్ 30 సూర్య న్యూస్** చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది జి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ మహిళల విభాగంలో నిర్వహించిన షూటింగ్ బాల్ పోటీల కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది జి.శ్రీధర్ రెడ్డి క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువుతోపాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని నిత్యం క్రీడలు సాధన చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. క్రీడా ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. జిల్లాలో మరియు రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న పరుశ రాముడిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా సీనియర్ మహిళల షూటింగ్ బాల్ పోటీలలో విజేతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళల జూనియర్ కళాశాల (పత్తికొండ)), ద్వితీయ స్థానంలో బాల భారతి ( ఓర్వకల్) తృతీయ స్థానంలో గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (కర్నూలు) జట్లు నిలిచాయని జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. రామాంజనేయులు , ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, కిరణ్ కుమార్ , సుభాన్ భాష, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




### బ్రాహ్మణుడి అంత్యక్రియలు నిర్వహించిన

## మే హెల్ప్ యు & వేడుకాపుర ఫౌండేషన్

**యాడికి నవంబర్ 30 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని కోటవీధిలో నివాసం ఉంటున్న కంబాలూరు రామేశ్వరయ్య అని పౌరోహిత్యం చేసుకునే బ్రాహ్మణుడు శుక్రవారం రాత్రి చనిపోవడం జరిగింది. మృతుడికి ఒక కుమారుడు ఒక కుమార్తె మరియు బంధువులు అంత్యక్రియలకు రాకపోవడం వల్ల యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకల ఫౌండేషన్ సభ్యులను అంత్యక్రియలు చేయడానికి సహకరించమని కొడుకు విష్ణు కోరడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు వెళ్లి కంబాలూరు రామేశ్వరయ్య అంత్యక్రియలను వారి సంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయడం జరిగింది. ఫౌండేషన్ సభ్యులు కోటవీధిలోని రామేశ్వరయ్య ఇంటి వద్ద నుంచి కోన రోడ్డు లోని స్మశానం వరకు పాడే మోసుకుంటూ తీసుకువెళ్లడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బంగారు బాల గంగవరం శ్రీధర్ శేఖర్ కూడా తమ వంతు పాడే మోసుకుంటూ రావడం జరిగింది. బంధువులు లేని వారికి దేవుడే దిక్కు అంటుంటారు అలాంటి దేవుళ్ళు మీరై మా తండ్రి అంత్యక్రియలను పూర్తి చేసినందుకు మీకు కృతజ్ఞతలు అని ఫౌండేషన్ సభ్యులకు తెలియజేశారు. ఫౌండేషన్ సభ్యులకు కూడా మా కార్యక్రమాలలో అంతిమయాత్ర కార్యక్రమం కాకుండా ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు రక్తదానం చేయించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, తదితర కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామని ఎవరికైనా అవసరమైనప్పుడు మా ఫౌండేషన్ సభ్యులను ఎవరిని సంప్రదించిన మేమంతా కలిసికట్టుగా వచ్చి కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు.ఈ అంతిమ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ,సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు చందగాని ధృవనారాయణ, చింతా నరసింహ, సాయి వరపు నాగరాజు, నిచ్చెన మెట్ల చంద్రశేఖర్, టీ లక్ష్మీకాంతమ్మ, కావల సుధాకర్ (వెంకటాం పల్లి),ఎద్దుల పుల్లయ్య (పి ఆర్ పల్లి), వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.






# ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వం

**ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు తూచా అమలు**

**ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల టౌన్ నవంబర్ 30సూర్య న్యూస్ :** ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను సగర్వంగా నిర్వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి మాసం నుంచే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు . అందులో భాగంగా శనివారం నంద్యాల నియోజకవర్గం లోని 29 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో షాదిక్ నగర నందు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజల తరఫున మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల పెంపు తో పాటు మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు అంతేకాకుండా గత వైసిపి ముఖ్యమంత్రి జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర అధ్వానంగా ఉన్న రోడ్లను కూటమి ప్రభుత్వం బాగు చేయించే కార్యక్రమాన్ని కూడా చేపట్టిందని గుర్తు చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చూస్తుందని మంత్రి ఫరూక్ తెలిపారు. టీడీపి ఎన్నికల మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి మయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు, రంగాలను వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 మాసాల్లోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లులా అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , కౌన్సిలర్ శ్రీదేవి , వాకా శివశంకర్ యాదవ్ , గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి , బ్యాంక్ తిమ్మయ్య , చాబోలు ఇలియాజ్ , బద్రిశెట్టి రవికుమార్ , నాగరత్నమ్మ , సాయిరాం , జ్యోతి రాయల్ , వేద సాయి , సంపంగి జయకృష్ణ , మంజుల సుధాకర్ , నరేష్ మరియు సచివాలయ సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కేజీహెచ్‌కు తరలింపు

**పాడేరు నవంబర్ 30 సూర్య న్యూస్:** ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయితీ గాజుల బంద గ్రామానికి చెందిన గొల్లూరి వంశీ (14) మండల కేంద్రంలోని ప్రభుత్వ



గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమం పాఠశాల-2 లో 9వ తరగతి చదువుతున్నాడు. బలహీనంగా ఉన్నాడని రక్తహీనతతో బాధపడు తున్నాడేమో అని భావించి అధికారులు శనివారం పాడేరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకొని వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థి గుండె సమస్యతో బాధపడుతున్నాడని వైద్యులు గుర్తించారు . విద్యార్థిని విశాఖపట్నం కెజిహెచ్ తరలించాలని సూచించగా తల్లిదండ్రులు నిరాకరించారు. వెంటనే సమాచారాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రాజెక్ట్ అధికారి జిల్లా ఆస్పత్రిని సందర్శించి విద్యార్థి తల్లిదండ్రులను ఒప్పించి ప్రత్యేకంగా అంబులెన్స్ ను ఏర్పాటు చేసి విశాఖపట్నం కెజిహెచ్ కు తరలించారు. అనంతరం ఆయన ట్రైబల్స్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి వంశీకి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వార్డెన్ రాంబాబును విద్యార్థి వెంట వెళ్లాలని పిఓ ఆదేశించారు. విద్యార్థితోపాటు వార్డెన్, విద్యార్థి తండ్రి కేజీహెచ్ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విశ్వామిత్ర, ఏ టి డబ్ల్యూ వెంకటరమణ, వార్డెన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రంగోలి పోటీలు

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించిన అధికారులు





**గుత్తి నవంబర్ 30 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు జిల్లా నియంత్రణ నివారణ విభాగం వారి ఆధ్వర్యంలో గుత్తి ఐ సి టి సి మరియు హాండ్స్ స్వచ్ఛంద సంస్థ కలిసి ప్రపంచ ఎయిడ్ దినోత్సవం పురస్కరించుకొని గుత్తి ఐ సి టి సి సెంటర్ దగ్గర రంగోలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ఇందులో మొదటి బహుమతి శివలక్ష్మి మరియు రెండో బహుమతి హేమావతి మూడో బహుమతిగా నాగేశ్వరి దక్కించుకున్నారు గెలిచిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ డాక్టర్ ఎల్లప్ప సూపరిండెంట్ ఐ సి టి సి కౌన్సిలర్ వెంకటేశులు ల్యాబ్ టెక్నీషియన్ అమర్నాథ్ హ్యాండ్స్ ప్రాజెక్టు మేనేజర్ రమేష్,ఏఎన్ఎం కవిత, ఎం ఈ ఏ సందీప్ మరియు కృష్ణవేణి, శంషాద్, రాధాకుమారి, జోష్న,లావణ్య పాల్గొన్నారు.

## పేద బ్రాహ్మణుని కంబాలూరు రామేశ్వరయ్య అంత్యక్రియలకు ఆర్థిక సాయం



కంబాలూరు రామేశ్వరయ్య

**యాడికి నవంబర్ 30 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కోట వీధిలో నివాసం ఉంటూ పౌరోహిత్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కంబాలూరు రామేశ్వరయ్య అనే బ్రాహ్మణుడు శుక్రవారం రాత్రి చనిపోవడం జరిగింది. శనివారం నాడు అంత్యక్రియలకు యాడికి ఆర్యవైశ్య సంఘంలో కొంతమంది సభ్యులు దాదాపుగా 12 వేల రూపాయలు చందాలు వేసుకుని సహకరించడం జరిగింది. చందాలు వేసుకున్న వారిలో కండే పాండురంగయ్య, గంగవరం చంద్రయ్య, మద్దాల నారాయణస్వామి, నిచ్చెనమెట్ల ప్రదీపు, శేఖర్, బచ్చు సుబ్రహ్మణ్యం, గోపి, రంగయ్య,మంజునాథ్, రవ్వ రాము, మారుతి, ప్రసాదు, హరి, పవన్, వీరందరు ధన సహాయం చేయడం జరిగింది. బంగారు బాల, గంగవరం శ్రీధర్, శేఖర్ తదితరులు దగ్గరుండి అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించారు. యాడికి బ్రాహ్మణ సంఘ సభ్యులు చెన్నకేశవ స్వామి ప్రధానార్చకులు హరి స్వామి పదివేల రూపాయలు అంత్యక్రియల ఖర్చుల కింద మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. అలాగే మే ఐ హెల్ప్ యు హెల్ప్ ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ యాడికి వారు ఆధ్వర్యంలో పది మంది వాలంటీర్లుగా వచ్చి ఈ అంత్యక్రియలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా బయ్యారం సొసైటీలో 'రైతే రాజు' పండుగ

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం:మూల మధుకర్ రెడ్డి

**మహబూబాబాద్ నవంబర్ 30 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘంలో రైతు విజయోత్సవ వేడుకలలో భాగంగా సంఘ రైతులకు స్వీట్లు తినిపించి



రైతే రాజు పండుగను సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వ్యవసాయ రంగానికి 54,280 కోట్లు ఖర్చు చేసిందని ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఆ ఘనత దక్కిందని అన్నారు. రైతు రుణమాఫీకి 22,22,67 మంది రైతులకు రూ.18 వేల కోట్లు రూపాయలు ప్రభుత్వం వెచ్చించిందని, సన్న రకం వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తుందని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం మరియు వరదల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టానికి ఆర్థిక సాయం, రైతు బీమా కవరేజీ ప్రీమియం చెల్లింపులు, పచ్చి రొట్టె ఎరువు తయారికి సబ్సిడీ అందజేస్తుందని, మార్క్ ఫెడ్ ద్వారా ధాన్యం సేకరిస్తుందని, వ్యవసాయ సంబంధిత నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుందని,ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ,వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్మాణాలు చేపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. బయ్యారం సహకార సంఘంలో 981 మంది రైతులకు దాదాపు రూ.2 కోట్లకు పైగా రుణమాఫీ వచ్చిందని, వచ్చిన రుణమాఫీలో తిరిగి పట్టా పాస్ పుస్తకాలు ఉన్న 596 మంది రైతులకు క్రాప్ లోన్లు మంజూరు చేసామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతే రాజు పండుగను రైతుల సమక్షంలో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం రైతులు సమక్షంలో సంఘం డైరెక్టర్లు చైర్మన్ మూల మధుకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి, చాగర్లమూడి భాస్కర్, చెరుకుపల్లి నాగమణి, కసనబోయిన శ్రీనివాస్,తెల్లం బిక్షం, బండారి మల్లయ్య, రైతులు,కొల్ల హరినాథ్ బాబు,రాసమల్ల నాగేశ్వరరావు,సంఘ సిబ్బంది అనూష, సురేష్,సతీష్ వెంకటేష్, ముధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరిగితే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు నవంబరు 30 సూర్య న్యూస్:** ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం జరిగితే ఉపేక్షించేదిలేదని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ప్రధాన రహదారుల కిరువైపుల ఆక్రమణలు జరిగితే వి. ఆర్. ఓలపై చర్యలు తీసుకుంటామన్నారు. రహదారులు భవనాల శాఖ కు చెందిన భూములు, బంజరు భూములు, గ్రామ కంఠం భూములు దురాక్రమణ జరగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే నని అన్నారు. శనివారం ఆయన కార్యాలయం నుండి ఐటిడి ఏ పి. ఓలు, సబ్కలెక్టర్లు, తాహశీల్దారులు, ఎంపిడి ఓలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరంబోకు స్థలాలు ఆక్రమణలు జరిగితే రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల వారీగా ప్రభుత్వ భూములను ఆడిట్ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఆక్రమణలపై సమగ్రమైన సర్వే చేసి సర్వే నెంబర్లు గుర్తించాలని అన్నారు. డిసెంబరు నెలాఖరు నాటికి ల్యాండ్ ఆడిట్ పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పాడేరు మండల కేంద్రం లో ఆక్రమణలు తొలగించాలని



సూచించారు. అంబేద్కర్ విగ్రహం పరిసరాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించి చిరువ్యాపారులను రైతు బజారుకు తరలించాలని ఆదేశించారు. ఆక్రమణలు జరిగితే వి. ఆర్. ఓను సస్పెండ్ చేస్తామన్నారు. వారపు సంతల్లో ప్రభుత్వ భూములను గుర్తించి షెడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. షెడ్ల నిర్మాణానికి గ్రామ సభ తీర్మానం చేయాలని, గ్రామ సభలో గిరిజన వ్యాపారులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. వారపు సంతలో వ్యాపారాలు చేస్తున్న గిరిజనులు, గిరిజనేతరులను గుర్తించాలని అన్నారు. చింతూరు, రంప చోడవరం డివిజన్లలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేయడానికి అనువైన భూములను గుర్తించి ప్రతిపాదించాలని పేర్కొన్నారు. రంపచోడవరం రెసిడెన్సియల్ స్కూలు సమీపంలో ఉన్న భూమిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. డిసెంబరు 3,4 తేదీలలో వి. ఆర్. ఓలు, ఆర్. ఐలకు రెవెన్యూ చట్టాలపై శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, పాడేరు, రంపచోడవరం సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రీ, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, 22 మండలాల రెవెన్యూ అధికారులు, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని..మోటార్ సైకిల్ పై ఉన్న మహిళ మృతి మరొకరికితీవ్ర గాయాలు

**గోపాలపురం నవంబర్ 30 సూర్య న్యూస్:** మోటార్ సైకిల్ పై వెళుతున్న ఇద్దరిని ఆటో ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై కే సురేష్ కుమార్ తెలిపారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలం లోని జగన్నాధపురం వద్ద ఏలూరు జిల్లా రెడ్డి గణపవరం నుంచి వాడపల్లి వెంకన్న సన్నిధికి వెళుతున్న ఇద్దరు వామిశెట్టి వెంకటేశ్వరరావు , రెడ్డి గణపవరం. షేక్ బేగం(35) రెడ్డి గణపవరం జంగారెడ్డిగూడెం మండలం,మోటార్ సైకిల్ పై వెళ్తుండగా జగన్నాధపురం గ్రామంలో రాజమండ్రి వైపు నుండి వస్తున్న ఎదురు గా వస్తున్నా ఆటో ఢీ కొనడంతో ఇద్దరు బైక్ తోసహ క్రింద పడిపోవడంతో బలమైన గాయాలు తీవ్ర రక్త శ్రావం తో ఇరువురిని 108 లో గోపాలపురం గవర్నమెంట్ హాస్పటల్ కి తీసుకుని వెళ్లి అక్కడ నుండి మెరుగైన వైద్యం కొరకు రాజమండ్రి అంబులెన్స్ లో వెళ్తుండగా మార్గ మధ్యలో ఎస్.కె.బేగం మృతి చెందడం జరిగింది. గాయపడి మృతిచెందిన ఈమెను 108 అంబులెన్స్ లో తిరిగి గోపాలపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో శవ పంచనామా చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు.ఎస్సై కే సురేష్ కుమార్ తెలిపారు.

## దేవాలయ నిర్మాణం కోసం నిధులు మంజూరు



**రుద్రవరం నవంబర్ 30 సూర్య న్యూస్ :** రుద్రవరం మండలం బీరవోలు గ్రామం లో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నిర్మాణముకు రూ 50 లక్షలు సిజిఎఫ్ నిధులు మంజూరైనట్లు టిడిపి నాయకుడు పుల్లగూర లక్ష్మీకాంత్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరు అయినా భూమి పూజ తోనే దేవాలయ నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. తిరిగి ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు ఎంఎల్ఏ భూమా అఖిల ప్రియ దృష్టికి తీసుకు వెళ్లారన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే దేవాదాయ శాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే దేవాలయ అధికారులను పనులు ప్రారంభించి త్వరగా దేవాలయ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారన్నారు. ఆగిన దేవాలయ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరిన వెంటనే స్పందించి నిర్మాణ పనులకు ఆదేశించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ , భూమా విక్యాత్ రెడ్డి, కి బిరవోలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

## డిసెంబర్ 7న జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి పూర్వ విద్యార్థులకు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**కర్నూలు నవంబర్ 30 సూర్య న్యూస్** డిసెంబర్ 7న జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పత్రికా ప్రకటన ద్వారా ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. జిల్లాలో వివిధ పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా లేదా దేశవ్యాప్తంగా ఎక్కడున్నా, వారు చదువుకున్న పాఠశాలల్లో డిసెంబర్ 7న జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమావేశాన్ని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తోందని, అందులో పూర్వ విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రొద్దుటూరు నవంబర్ 30 సూర్య న్యూస్** స్థానిక టిడిపి బీసీ నాయకులు మరియు ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ హాల్ వద్ద స్వీటు కేసరి. పులగం అన్నం. పల్లీల చట్నీ. పచ్చిపులుసు. అరటి పండ్లు మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## టీడీపి నాయకులు పేదల స్థలాలను కబ్జా చేశారనడం అవాస్తవం

ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి

**పులివెందుల నవంబర్ 30 సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని భూమిని టీడీపి నాయకులు కబ్జా చేస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నామని




టీడీపి ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి మహబూబ్ బాషా పేర్కొన్నారు. పులివెందులలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈరోజు ఉదయం పులివెందులలో కొంత మంది వైసీపీ నాయకులు మహిళలను అడ్డుపెట్టుకొని టీడీపి నాయకులు మీ భూమిని కబ్జా చేశారంటూ వారిని మభ్యపెట్టి వారి చేత పుకార్లు వ్యాప్తి చేయడం చాలా హేయమైన చర్య అని అన్నారు. టీడీపి నేతలు నిజంగా కబ్జా చేసి ఉంటే ఈ ఐదేళ్లు వైసీపీ నాయకులు కళ్ళు మూసుకుని నిద్రపోతున్నారా అంటూ ఆయన వైసీపీ నాయకులను నిలదీశారు. మీ వైసీపీ పాలనలో మీ నాయకులకు కాకుండా ఎవరికైనా ఒక సెంటు భూమిని పక్కకు పోనిస్తారా అని అన్నారు. 508 సర్వే నెంబర్లో మాభూమి ఉందంటూ వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారని ఇప్పుడు తగాదా నడుస్తున్న భూమి 512/7 సర్వే నంబర్ లో ఉందన్నారు. 2001 లోనే అప్పటి ప్రభుత్వం అబ్దుల్ కలాం అనే వ్యక్తికి 2001లో భూమిని ఇవ్వడం జరిగిందని అన్నారు. వైసీపీకి చెందిన నాయకులు 2014లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూమిని ఆక్రమించడంతో అప్పట్లోనే జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కబ్జాదారులు ఎవరో ప్రజలందరికీ తెలుసని మాభూమి ఆక్రమించి సామాన్య ప్రజలకు అమ్ముకొని ఈరోజు వాళ్ళను మా పైకి ఉసిగొల్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. వైసీపీ నాయకుల వల్ల సామాన్య ప్రజలకు ఏదైనా అన్యాయం జరిగి ఉంటే మేము కూడా వారి తరపున పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని టీడీపి ప్రభుత్వం ఎప్పటికీ ప్రజల పక్షాన ఉంటుందని వైసీపీ నాయకుల అక్రమాలను అన్యాయాలను ఎండ కడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

ప్రజలకు సభ్యతంపై అవగాహన కల్పించాలి ...టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్

**పాడేరు నవంబర్ 30సూర్య న్యూస్:** కేంద్రం లో రాష్ట్ర జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్సులు, నాయకులకు తో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై రెవ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.... పార్టీ సభ్యత్వంతో పార్టీ కార్యకర్తలు మరణిస్తే ఇన్సూరెన్స్ ఇచ్చే దేశంలో ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనని, పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం చేయించే బాధ్యత ప్రతి ఒక్క క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జులు నాయకులు తీసుకోవాలని, సభ్యత్వ నమోదుపై పార్టీ నాయకులు దృష్టి సారించాలనీ,టీడీపీ సభ్యత్వం వల్ల మేలు జరుగుతుందని ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలనీ అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి సభ్యత్వం చేయాలనీ ,సభ్యత్వం వల్లనే పార్టీ గుర్తింపు ఉంటుందని, సభ్యత్వం వల్ల ఒక కుటుంబానికి పార్టీ భరోసా ఇస్తుందని ,కాబట్టి ప్రతి ఒక్కరికి పార్టీ సభ్యత్వం చేయించేలా చూడాలని ,అలాగే పార్టీ శాశ్వత సభ్యత్వం చేయించేలా అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని, మండల అధ్యక్షులు క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు బాధ్యతగా వ్యవహారించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ జీసీసీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు,అరకు



పార్లమెంట్ అధికార ప్రతినిధి, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టిసెల్ ఆర్గనైజషన్ సెక్రటరీలు సాగర సుబ్బారావు,అధికటియ తిరుపతిరావు,పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి పాంగి. నాగేశ్వరరావు, ముంచంగిపుట్టు మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్,హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి,పద్మపురం ఎంపీటీసీ కీల్లో సాయిరాం, అరకు పార్లమెంట్ టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,గూడ సర్పంచ్ కంబిడి జ్ఞానప్రకాష్, శోభకోట సర్పంచ్ పలాసీ శశి భూషణం నాయుడు, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, అరకువెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, అరకు పార్లమెంట్ టి ఎన్ టీ యూ సీ ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి, అరకు పార్లమెంట్ మహిళల ప్రధాన కార్యదర్శులు సాగర సత్యవతి, ఎల్ బి కళావతి, మండల మహిళ ప్రధాన కార్యదర్శులు వంతల ద్రౌపతి, కిముడు మహేశ్వరీ, కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు ,తీగలవలస మాజీ సర్పంచులు కామేశ్వరారావు,గుంటగన్నెల తేడాబారికి గెన్ను,లక్ష్మిపేట మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,మాజీ సర్పంచ్ దేముళ్ళు, మాజీ ఎంపీటీసీ దూరియా నూకరాజు గూడ వైస్ సర్పంచ్ కోడా రాంబాబు,అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు కూడా భూషణం రావు,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్ర అచ్చిబాబు డుంబ్రిగుడ క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, ముంచంగిపుట్టు క్లస్టర్ ఇంచార్జి గడుతుల మురళి,యూనిట్ ఇంచార్జులు శెట్టి జక్కయ్య, కమలాకర్,కీల్లో రాంబాబు,కీల్లో లైకోన్,కొర్ర శేషగిరి రావు, అంటిపర్తి రవీంద్ర,దార రవి,టీడీపీ నాయకులు చట్టు అప్పలరాజు,శివ సాగర్ రామన్నదొర, జంపరంగి తిరుపతి రావు చవిటియా గోపాలం,కామేష్ మహిళ నాయకులు రాధికా,ఆరు మండలలా యూనిట్ బూత్ ఇంచార్జులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మజ్దూర్ యూనియన్ గుర్తుజెండాకె మన ఓటు

**నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ కొరకు కృషి**

**వేడెక్కిన రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల ప్రచారం**

**రేణిగుంట నవంబర్ 30 సూర్య న్యూస్** దక్షిణ మధ్య రైల్వే గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో ఉత్కంఠ రేపుతున్నాయి. బరిలో



నిలిచిన కార్మిక సంఘాలుహోరా హోరీగా భారీ వర్షం పడుతున్న మద్దూర్ యూనియన్ సంఘాలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికుల దగ్గరకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 4, 5 దక్షిణ మధ్య రైల్వే ఎన్నికలు జరుగునున్నాయి. నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీఉదయ భాస్కర్,వర్క్ షాప్ డివిజనల్ సెక్రెటరీ బుచ్చి రెడ్డి పాల్గొని వర్క్ షాప్ లో ఉన్న అన్ని షాపులను సందర్శించి కార్మికులను కలిసి వాళ్ళ యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం యూనియన్ఆఫీస్ నందు సమావేశంలోకార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో పోటీ చేసేందుకు ఐదు సంఘాలు పోటీ పడుతున్నాయని, ఇది ఇలా ఉండగా గత ఎన్నికలలో దండోరా మోగించిన ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రచారంలో ముందు దూసుకుపోతూ ఉందని రైల్వే కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఎప్పుడు ముందు ఉంటుంది నిత్యం కార్మికుల హక్కుల కొరకు పోరాడుతూఉంటుంది, కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించేందుకు పోరాడడంలో మజ్దూర్ ముందుంటుందని రైల్వేలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు కృషి చేస్తున్నామని కార్మికుల పై పడుతున్న అధిక పని భారాన్ని తగ్గించేందుకు పోరాడతామన్నారు. కార్మికుల పోస్టులను సరెండర్ కాకుండా కాపాడుదాంమని సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ పోరాటాలలో అనేక విజయాలు సాధించమని సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా రైల్వే కార్మికులకు తీసుకు వస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వచ్చేవరకు మజ్దూర్ యూనియన్ పోరాడుతూనే ఉంటుందని ఎనిమిదవ పే కమిషన్ కూడా తీసుకువస్తాం కార్మికులకు అండగా ఎర్రజెండా ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియ సిఆర్ఎస్ లోని కార్మికులు మజ్దూర్ యూనియన్ గుర్తు జండా గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎస్ మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ బాబు, చైర్మన్ సదాశివరెడ్డి,ట్రెజరర్ ముని కుమార్,ఆఫీస్ బేరర్స్ కార్మికులు మహిళా కార్మికులు భారీగా పాల్గొన్నారు.

# ఒక్కరోజే ముందే పింఛండ్ల పండగ

**ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ ఆధ్వర్యంలో ఫించన్లు పంపిణీ**


**ఆలూరు నవంబర్ 30 సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తారీకున పంపిణీ చేయాల్సిన ఫించన్ కార్యక్రమం



ఒకటవ తేది ఆదివారం కావడంతో ముందు రోజు 30 వ తేది శనివారం పంపిణీ చేయాలనీ ఆదేశాలు జారీ చేయడంతో ఆదేశాల మేరకు శనివారం ఆలూరు తెలుగు దేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ ఆలూరు పట్టణంలో సిద్దేశ్వర కాలని లో వితంతు, వృదాప్య, ఇతరేతర పింఛన్ల లబ్ధి దారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్రం అప్పుల విభిలో ఉన్నపటికీ పింఛన్లు మాత్రం అనుకొన్న సమయానికి పంపిణీ చేసి వృదుల అవసరాలు తీర్చడానికి నిత్యం కృషి చేస్తుందనీ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు కూడా అనుకొన్న సమయానికి జీతాలు చెల్లించేందుకు కార్యాచరణ ప్రణాళిక చేయడం సంతోసమని, ఫించన్ దారుల తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురజాడ అప్పారావు వర్ధంతివేడుకలు

**గుత్తి నవంబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలో ని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో శనివారం ఉదయం పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబూబాకర్, అదనపు కార్య దర్శి




జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో 109వ ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమంను నిర్వహించారు. ముందుగా సెక్రెటరీ రామ్ మోహన్,అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు గురజాడ అప్పారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రెటరీ లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈయన ప్రముఖ తెలుగు రచయిత, గురజాడ అప్పారావు తన రచనల ద్వార సాంఘీక పరివర్తన కు ప్రయత్నించిన మహాకవి.చివరి రోజుల్లో అనారోగ్యంతో మరణించారు అని అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, సెక్రెటరీ రామ్ మోహన్, అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రెటరీ లక్ష్మి నారాయణ రెడ్డి, శామ్యూల్, చెన్నారెడ్డి, హస్సన్ అహమ్మద్, స్వామిదాస్, నారాయణ శెట్టి, మద్దులేటి తదితరులు పాల్గొనడం జరిగినది .

# సవదత్తి యల్లమ్మ దేవాలయంలో ఘనంగా కార్తీక శనివార దీపోత్సవం





**హొళగుంద నవంబర్ 30 సూర్య న్యూస్:** హొళగుందలో శ్రీ సవదత్తి యల్లమ్మ దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా దీపోత్సవం కార్యక్రమాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.రేణుక యల్లమ్మ దేవికి ప్రత్యేకంగా పూజలు చేసి ,అందంగా అమర్చిన దీపాలను భక్త మహిళలు ఓం నమః శివాయ నినాదాలతో దీపాలను వెలిగించారు.దీపాలతో దేవికి హారతి పట్టారు.వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందించారు.

# వేలాది భక్తులతోవాడపల్లి వెంకన్న ఆలయం

**వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న హీరో ప్రభాస్ తల్లి శ్యామలాదేవి**

**వచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తునాం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు**

**ఆత్రేయపురం నవంబర్ 30సూర్య న్యూస్ :** గోవింద స్వరాలతో వెంకన్న ఆలయం భక్తులతో కిటికీలాడింది. కోనసీమ తిరుమల







తిరుపతి వాడపల్లి వెంకన్న ఆలయం శనివారం వేలాది భక్తులతో ఆలయ పరిసరాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి. రాత్రి వేళలో సుధీర ప్రాంతాల నుండి భక్తులు కాలనడకన నడిచి వచ్చి వారి మొక్కులు చెల్లించుకున్నారు. మరి కొంతమంది భక్తులు వారి వారి వాహనాల్లో ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా విశిష్టగోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.మరి కొంతమంది. తలనీలాలు చెల్లించి స్వామి ఆలయం చుట్టూ గోవిందా గోవిందా అంటూ ఏడు ప్రదక్షిణాలు చేసి ముడుపులు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం వారు ఏర్పాటు చేసిన అన్న సమారాధన ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే హీరో ప్రభాస్ తల్లిగా భావించే, కృష్ణంరాజు స్వామి వారిని దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, ఆలయ సిబ్బంది వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందించి సత్కరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు, వచ్చిన భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి ఎక్కడ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము, క్రైమ్ ఎస్ఐ నరేష్ వారి సిబ్బందితో, దొంగతనాలు జరగకుండా, ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలలో పర్యవేక్షిస్తూ ప్రత్యేక నిఘా పెట్టారు.

# ఘనంగా సామూహిక కుబేర పాశుపత హోమం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**మణుగూరు నవంబర్ 30 సూర్య న్యూస్:** పట్టణంలోని శివలింగాపురంలో గల స్వయంబుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ నిలకంఠేశ్వర స్వామి సతిసమేత నీలా సుందరి దేవి ఆలయంలో శనివారం అద్వైత్ శర్మ అర్చకులు ఘనంగా సామూహిక కుబేర పాశుపత హోమం నిర్వహించారు. మనమందరం ఐశ్వరవంతులు కావాలని పతినిత్యం ప్రయత్నం చేస్తుంటాం. అటువంటి ఐశ్వరం సొంతం చేసుకోవాలని రకరకాల ఆధ్యాత్మిక మార్గాలు చేస్తారు. ఆ



క్రమంలో అందరికి శుభాలు కలగాలని, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడి, అప్పుల బాధ లేకుండా ఋణ బాధల నుండి విముక్తి పొంది అష్టఐశ్వరాలు కలిగించాలని అర్చకులు అద్వైత్ శర్మ ఈ కుబేర పాశుపత హోమం సామూహికంగా నిర్వహించారు. మహాభారత కాలంలో సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడికి ఎక్కడ ఓడిపోయే పరిస్థితి ఎదురవుతోందోనని పరమేశ్వరుడి అనుగ్రహం కోసం అర్జునుడితో చేయించినటువంటి పూజ ఈ పాశుపతం దానికి సంతోషించినటువంటి పరమశివుడు అర్జునుడికి పాశుపతాస్త్రం బహుమతిగా ఇవ్వడం జరిగింది. అంత మహిమాన్వితమైనటువంటి పాశుపతములలో అనేక రకములు గలవు అందులో ఐశ్వర్యాన్ని కలిగించేటువంటిది, ఈ కుబేర పాశుపతం 11 రోజులపాటు పాతాళ స్వయంభు నీలకంఠేశ్వరుడికి కుబేర పాశుపత అభిషేకం నిర్వహించి 11 రోజున ఉదయాన్నే అభిషేకం పూర్తి చేసుకుని తదనంతరం ఈ కుబేర పాశుపత హవనం చేయడం జరుగుతుంది. ఈ పూర్ణాహుతితో ఈ యొక్క కుబేర పాశుపత యాగం పూర్తవుతుంది. 11 రోజులపాటు యదేచ్ఛగా సాగేటువంటి ఈ పూజా కార్యక్రమాన్ని కుబేర పాశుపత యాగం అంటారని అర్చకులు భక్తులకు తెలియజేశారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక మంత్రోచ్ఛరణతో ప్రాణ ప్రతిష్ట చేసి, కలశ పూజలు చేశారు. అనంతరం కుబేర పాశుపత హోమం వేద మంత్రాల నడుమ భక్తులకు అర్చకులు సామూహిక హోమం చేయించారు. అనంతరం శివలింగానికి క్షీరాభిషేకం చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. సంపదలకు అధిపతి అయిన కుబేరుని శాంతింపజేయడానికి కుబేర పాశుపత హోమం నిర్వహిస్తారని వివరించారు. ఆర్థిక నష్టాలు, తీవ్రమైన అప్పులు లేదా జీవితంలో ఎక్కువ సంపదను పొందాలనే కోరికతో బాధపడుతున్న ఎవరైనా కుబేర పాశుపత హోమం చేయచున్నారు. ఈ హోమం భక్తుడు అతని/ఆమె ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోకుండా ఎలాంటి అడ్డంకులు వచ్చినా నాశనం చేస్తుందని తెలిపారు. హోమం ఆర్థిక వృద్ధిని, వ్యాపారంలో విజయం, కార్యాలయంలో ప్రమోషన్, అప్పుల నుండి విముక్తి, మంచి ధన ప్రవాహాన్ని తెస్తుందన్నారు. భగవంతుడు కుబేరుడు తన భక్తులను విలాసాలతో అనుగ్రహిస్తాడని, రుణాలను తీర్చగలడని, జీవితంలో ఐశ్వర్యాన్ని పొందే శక్తిని ప్రసాదిస్తాడని భక్తులకు అద్వైత్ శర్మ తెలియజేశారు.

# కార్తీక మాస చివరి వారంలో ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**గుత్తి నవంబర్ 30 సూర్య న్యూస్** మండల పరిధిలోని కరటికొండ గ్రామంలో కొలువైన ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించినట్లు దేవాలయ ప్రధాన అర్చకుడు సూర్యనారాయణ తెలపడం జరిగింది. ప్రధానంగా స్వామికి ఆకు పూజ అభిషేక పంచామృత అభిషేకాలతో పాటు మాలదారులు కూడా ప్రత్యేక పూజలు చేయడం జరిగినది స్వామి వారికి సాయంకాలం గ్రామ ప్రజలకు సమక్షంలో భజన కార్యక్రమం జరిగినది అని అర్చకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పులివెందులలో దారుణ హత్య



**పులివెందుల నవంబర్ 30 సూర్య న్యూస్** మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె సమీపంలో ఎర్రబల్లె తండాలో కుటుంబ కలహాలతో కొడుకు ను తండ్రి దారుణంగా కొట్టి హతమార్చిన ఈ ఘటన వెలుగు చూసింది. పోలీసుల వివరాల మేరకు భూక్యా రాజ్ కుమార్ నాయక్ (24)ను తండ్రి కుళ్ళాయప్ప నాయక్ శుక్రవారం రాత్రి రోకలి బండతో కొట్టి హత్య చేశారు. రాజ్ కుమార్ నాయక్ తల్లి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం బారిన పడి మృతి చెందడంతో తన తల్లిని తండ్రి సరిగ్గా చూసుకోకపోవడంతోనే మృతి చెందిందంటూ రాజ్ కుమార్ నాయక్ తండ్రితో కొద్దిరోజులుగా గొడవలకు దిగుతుండేవాడు. శుక్రవారం రాత్రి కూడా తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ జరుగగా తండ్రి కుళ్ళాయప్ప నాయక్ ఆవేశంలో రోకలిబండతో తలపై కొట్టడంతో రాజ్ కుమార్ నాయక్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్పై విష్ణు నారాయణ, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీఎం వరాల జల్లుకు యువత దిల్ కుష్


**స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బి.ఎం నాదల్**



**రాయదుర్గం నవంబర్ 30 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బొమ్మనహాల్ మండల పర్యటన సంద ర్భంగా రాయదుర్గం నియోజకవర్గం వర్గానికి బీటీపీ ప్రాజెక్టు, ఊతకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు. అదేవిధంగా డి హీరేహాల్ మండలంలో ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు సెజ్ క్లస్టర్ ఏర్పాటు, హంద్రీనీవా ఆధునీకరణ పనులు, చేస్తామని రాయ దుర్గం నియోజకవర్గం యువతలో రైతుల్లో ఆనందం వ్యక్తం అయిందని నాదల్ అన్నారు. నూతన బాలురు రెసిడెన్షియల్ పాఠశాల, ఆంజనేయ స్వామి గుడి గోపురం నిర్మాణానికి నిధులు ఇచ్చి నియోజకవర్గంలో రోడ్లు డ్రైన్ల నిర్మాణం చేపడుతామని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు చెరువుతో నియోజకవర్గం అభివృద్ధి వైపు వెళ్లడం ముఖ్యమంత్రి పర్యటన ప్రజల్లో దిల్ కుష్ అని తెలిపారు.

# ర్యాలీ ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తుల తాకిడి

**రోడ్డు సదుపాయం కల్పించాలంటూ వేడుకుంటున్న భక్తులు**





**ఆత్రేయపురం నవంబర్ 30సూర్య న్యూస్ :** ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు.ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ జిల్లాలో వెలసిన ముందు పురుషరూపం వెనకాల స్త్రీ రూపం కలిగి ఉన్న ఆలయానికి అలాగే ఎదురుగా వెలిసిన అభిషేక ప్రియుడు స్వయంభు ఉమా కమాండలేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి వారి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం వారి ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అలాగే అధిక సంఖ్యలో భక్తులు వస్తుండడంతో భక్తుల వాహనాలు ట్రాఫిక్ జామ్ కావడంతో ఇబ్బందులు తలెత్తాయి. రోడ్డు సౌకర్యాలు కల్పించాలని భక్తులు వేడుకుంటున్నారు.

# ప్రభుత్వం మారినా...ఎండియు వాహనంపై ఫోటోలు మారలేదు..!

**పట్టించుకోని సంబంధిత అధికారులు..!**


**హొళగుంద నవంబర్ 30సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్న స్థానిక రేషన్ పంపిణీ వాహనంపై మాత్రం గత ప్రభుత్వం స్టిక్కరే ఉండడంతో స్తానిక నేతలు ఇంకా వైకాపా ప్రభుత్వం ఉందా అన్న అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నారు. అయితే గత నాలుగు నెలలుగా ఇతర ఎండియు వాహనాలపై గత ముఖ్యమంత్రి ఫోటోతో ఉన్న స్టిక్కర్ను తొలగించారని, అయితే స్థానిక వాహనంపై మాత్రం ఇంకా ఫోటోను తొలగించక, అదే మాజీ ముఖ్యమంత్రి జపం చేయడం ఎంతవరకు సమంజసం అంటూ కూటమి నాయకులు వాహన దారుడు తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పనిచేస్తూ.. గత ప్రభుత్వం ముఖ్యమంత్రిని ఇంకా తన వాహనంపై ఉంచుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పనిచేస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చే జీతాన్ని తీసుకుంటూ, గత ముఖ్యమంత్రి పై ఉన్న ప్రేమను మరువలేక ఇలా బాహాటంగా ఆటో పై ఉన్న స్టిక్కర్



ను తీయలేదా, లేదా నిజంగానే ఆయనకు గత ముఖ్యమంత్రి జగన్ పై ప్రేమ ఉందో తెలియడం లేదని స్థానిక నేతలు, కూటమి నాయకులు ఆ ఆటో వాహనం ఎండీయు ఆపరేటర్ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సదరు ఎండియు వాహనం తీసి ప్రజలకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం పై మమకారాన్ని పెంచాలని నాయకులు అంటున్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం గెలిచి నాలుగు నెలలు కావస్తున్న ప్రభుత్వ అధికారులు ఇలాంటి వాటిని పట్టించుకోకపోవడంపై కూడా అనేక అనుమానాలకు తావిస్తోందని ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి ఆ ఎండియు వాహనంపై ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ఉన్న స్టిక్కర్ను తీసివేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక నేతలు వాపోతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసిన ముఖ్యమంత్రి



**రాయదుర్గం నవంబర్ 30 సూర్య న్యూస్** బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామం లోని ఇందిరమ్మ కాలనీలో శనివారం మధ్యాహ్నం ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారురాలు పాల్తూరు రుద్రమ్మ భర్త పాల్తూరు మరిచేడప్ప ఇంటి వద్దకే శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లి రూ. 4వేలు వితంతు పెన్షన్ ను స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బాబు షూరిటి బాదుడు గ్యారంటీ అనే రీతిలో

## కూటమి ప్రభుత్వం : కురసాల

**కాకినాడ బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్** అసలు కూటమి నాయకుల మధ్య సఖ్యత ఉందా అనే అనుమానం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన లో సామాన్య ప్రజలకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు కూటమి ప్రభుత్వం పై తన దైన శైలిలో ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం తన పార్టీ కార్యాలయం లో కన్నబాబు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు కావాలని జనసేన బీజేపీ కలిసి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కాకముందే ప్రజలపై అనేక రకాలుగా బాదుడు కార్యక్రమం చేపట్టారని దానిలో భాగమే విధ్యుత్ చార్జీలు పెంపు అని బాబు షూరిటి బాదుడు గ్యారంటీ ప్రారంభం అయిందని కన్నబాబు విమర్శించారు సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నే రాష్ట్రానికి సంబంధించిన పోర్టు లో రానీవటం లేదని అన్నారంటె కూటమి ప్రభుత్వంలో ఏమీ జరుగుతుందని అనుమానం ప్రజల్లో మొదలైందని అన్నారు సా క్షాత్తు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కాకినాడ పోర్టులో ఎవరైనా తీవ్ర వాదులు వస్తే ఎవరూ సమాధానం చెపుతారని అనడం ఆయన ప్రభుత్వాన్ని ఆయనే ప్రశ్నించు కున్నారని అన్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఎక్కడ ఏమి జరుగినా తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై నింథలు వేయడం సరికాదని హితవు పలికారు.



## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**గుంతకల్లు నవంబర్ 30 సూర్య న్యూస్ :** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ప్రగతి మైత్రి మహిళ సంఘం అధ్వర్యంలో క్యాండిల్ లైట్ (స్మారక దినము) HIV/AIDS తో మరణించిన వారిని గుర్తు చేసుకుంటూ వారి పట్ల ప్రేమ మరియు సంఘీభావం తెలియచెసి, వారి కుటుంబ సభ్యుల భాదను నయం చేద్దాం అనే నినాదం తో హెచ్ఐవి/ఎయిడ్స్ తో మరణించిన వారి స్మృతి చిహ్నంగా నివాలర్పించడము జరిగింది. ఈ కార్యక్రమాన్ని నేడు డిసెంబరు 1 వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా సాక్స్ వారి ఆదేశాలు ప్రకారం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ప్రాజెక్టు మేనేజర్ బి.రమేష్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమములో ఏరియా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాంప్రసాద్ డాక్టర్ ప్రజ్ఞ ఐసీటీసీ, DSRC,PPTC కౌన్సిలర్ ప్రసాద్, శ్రీ పీరా నాయక్,సుమలత , LT కిరణ్, షేక్ష స్టాఫ్ నర్సు రాజమ్మ ,టీబీ రాజక్ ,ప్రగతి మైత్రి మహిళ సంఘం ప్రెసిడెంటు కమల,ప్రాజెక్ట్ డైరెక్టర్ నూర్జహాన్,మేనేజర్ రమేష్,రాధ, లక్ష్మీదేవీ, లక్ష్మీపతి, భూలక్ష్మి,సరస్వతి,ఎల్లమ్మ, మంగమ్మ, మరియు సంఘం సభ్యులు,హాస్పిటల్ సిబ్బంది, పాల్గొనడం జరిగింది.





### ముందస్తు భరోసా పెన్షన్ల పంపిణీతో


## లబ్ధిదారులు హర్షం



**ఆలూరు నవంబర్ 30 సూర్య న్యూస్:** పట్టణంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ జ్యోతి దంపతుల ఆదేశాల మేరకు సర్పంచ్ అరుణాదేవి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ తదితరులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పలు కాలనీలలో వేకువ జామునే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను ఒకరోజు ముందుగానే అందజేయటంతో లబ్ధిదారులు కూటమి ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు ఇంటివద్ద చేరుస్తామని నాయకులు చెప్పటంతో కూటమి ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అరికేర సర్పంచ్ నాగరాజు సీనియర్ తెదేపా నాయకుడు మద్దిలేటి మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**తుగ్గలి నవంబర్30 సూర్య న్యూస్** మండల పరిధిలోని రాతన గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో విశ్వమోహన్ స్వయంగా ఇంటింటికి వెళ్లి



పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పింఛన్లు పంపిణీ 93 శాతం పూర్తయిందని ఆయన తెలియజేశారు.

# ఎయిడ్స్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు

**ఆత్రేయపురం /రావులపాలెం నవంబర్ 30 సూర్య న్యూస్** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను పురస్కరించుకుని శనివారం అవగాహన కల్పించారు. కొత్తపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఐసిటిసి కౌన్సిలర్ ఎండి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్. అరుణ్ కుమార్, జువాలజీ, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ కె. సౌజన్య సంయుక్త ఆధ్వర్యంలో డా.వి. శ్రీనివాసరావు అధ్యక్షతన హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సు రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిటిసి కౌన్సిలర్ డిఎం ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో యువత పెడదారిని పడుతుందని,అనేక చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, మత్తుమందుల భారినపడి తమ ఆరోగ్యాలను, భావి జీవితాలను పాడు చేసుకోవటం జరుగుతున్నదన్నారు. ప్రిన్సిపాల్ డా.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని,ప్రపంచ దేశాలతో పోల్చినట్లయితే భారతదేశంలో యువత ఎక్కువగా ఉన్నదని, ఈ యువత సక్రమమైన మార్గంలో పయనించి దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, సన్మార్గంలో






పయనించాలని, చెడి వ్యసనాలకు లోను కావద్దని, హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడవద్దని, ఎయిడ్స్ మహమ్మారిని భారతదేశము నుండి తరిమి కొట్టాలన్నారు. అనంతరం జాతీయ రహదారిపై విద్యార్థులచే మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ కు సంబంధించి రంగోలి, పోస్టర్ పెయింటింగ్, రీల్ మేకింగ్ వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బిపిన్ రెడ్డి, సత్యమూర్తి, సుభాషిని,సుమలత, రజిని, హరిబాబు,రాజేంద్ర, శ్రీనివాస్, దుర్గాదేవి, సిద్ధార్థ,చినబాబు, సుధారాణి, జాయ్, సుందర్ రామిరెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన- ఎమ్మెల్యే కాలువ



**రాయదుర్గం నవంబర్ 30 సూర్య న్యూస్** బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు నేమకల్లు హెలీప్యాడ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. కు చేరుకున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, మాజీ కలెక్టర్, ఎస్పీ, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు స్వాగతం పలికారు.

### అవినితి కాంట్రాక్టర్ పై

## చర్యలు తీసుకోరా..!

**పంచాయతీ అభివృద్ధికి తోడ్పడండి..?**



**పామిడి నవంబర్ 30 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నటువంటి నాయకుడు గతంలో పంచాయతీ మోటార్ రిపేర్ పని కాంట్రాక్టర్గా పనిచేసిన నాయకుడు మోటర్లు స్వాహా చేసి అవినీతి సొమ్ము చేసుకున్నాడన్న బలమైన ఆరోపణలు వినిపిస్తున్న అతనిపై చర్యలు తీసుకుంటే నార్ధోడే లేడని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు వివరాల్లో గెలిచే ఇప్పుడు పనిచేస్తున్నటువంటి ఈవో గోపాల్ ఎక్కడ లంచం అనే మాట అవినీతిని ప్రోత్సహించిన అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఈవో గోపాల్ గతంలో ఒక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోటర్లు రిపేరు ఉన్నాయని మెకానిక్ ని అడ్డం పెట్టుకుని వారి తోటలో ఇంటిదగ్గర మోటర్లు దిగించుకుని దర్జాగా ఉన్నాడని ఆరోపణలు ఉన్నాయి ఎలాగైనా ఈవో గోపాల స్పందించి అవినీతి నాయకుల పై చర్య తీసుకుని పంచాయతీ అభివృద్ధికి తోడ్పడితే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎందుకంటే గతంలో పామిడి పట్టణంలో మేమే నాయకులమని చెప్పుకునే వారు కనీసం ఇప్పుడు కార్యకర్తల కోసం పని చేయకుండా కేవలం వారి సొంత ప్రయోజనాలు తీసుకోవడమే గాక గతంలో అవినీతి సొమ్ము పంచాయతీకి బురిడీ కొట్టించి సొమ్ము చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని అభివృద్ధికి తోడ్పడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం



**చిలమత్తూరు రూరల్ నవంబర్ 30 సూర్య న్యూస్** మండల పరిధిలోని టేకులోడు గ్రామం నందు పౌరుల హక్కుల గురించి ప్రభుత్వ పథకాల గురించిపౌరుల యొక్క బాధ్యతలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీ బి జగన్నాథ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మునీర్ భాష గ్రామ రెవెన్యూ అధికారి అశ్వత్త నారాయణ మరియు గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

### వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అయ్యప్ప స్వామి వారికి

## 26 రకముల ద్రవ్యములతో అభిషేకాలు

**పెదన నవంబర్ 30సూర్య న్యూస్** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీ హరి హర పుత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఆలయం నందు శ్రీ అయ్యప్ప స్వామి వారి మండల పూజలు పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు శ్రీ అయ్యప్ప స్వామి వారికి 26 రకముల ద్రవ్యములతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి వారి భక్తి పాటలు భజన కార్యక్రమంలో స్వాములు పాడిన పాటలు పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించాయి. పెదన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెదన పట్టణ పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు భవానీలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని మంత్రపుష్ప, తీర్థ, ప్రసాదములు స్వీకరించి ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అని శ్రీ అయ్యప్ప స్వామి వారిని స్మరిస్తూ శ్రీ వాసవి క్షేత్రం మారుమోగింది. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటుచేసిన సద్దిలో అయ్యప్ప స్వాములు, భవానీలు, భక్తులు 300 మంది పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి వారిఅన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు చిట్టూరి పశుపతినాథ్ బాబు, జల్లూరి రాంబాబు కార్యదర్శి జవాజి నాగు ఉత్సవములు కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కార్యవర్గ సభ్యులు తమ్మన రాజశేఖర్, బోదినపల్లి శ్యాం ప్రసాద్, దేసు శ్రీనివాస్ తాడేపల్లి రామకృష్ణ కొల్లిపర పవన్ కుమార్,జల్లూరి సత్యనారాయణ, మాటూరి వెంకటేశ్వరరావు, గోకవరపు నాగరాజు సభ్యులు ఉదయగిరి గోపాల్. కొల్లూరి భాస్కర్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మితాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యవర్గ సభ్యులు కొల్లూరి అపర్ణ, దేసు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## పండుగలా ముందస్తు పెన్షన్ పంపిణీ కార్యక్రమం

**హొళగుంద నవంబర్ 30 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి, కన్వీనర్ తిప్పయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీ, బుడగ జంగాల కాలనీ, మరియు వివిధ కాలనీలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛను ను లబ్ధిదారులు చెంతకు వెళ్లి వాడ వాడల వాడ వాడల ఇంటింటికి వెళ్లి తలుపుతట్టి మరీ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిదానంద, ప్రసాద్, తెలుగుదేశం నాయకులు జంగాల లక్ష్మన్న కురువ మల్లికార్జున మరియు కాలనీవాసులో తెలుగుదేశం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి బాటలో గ్రామాలు

**దేశాభివృద్ధిలో గ్రామాలే పట్టుకొమ్మలు....ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం**

**ఎన్నికలలో ఇచ్చిన హామీ అవ్వతాతలకు రూ.4000 పింఛన్ పంపిణీ చేస్తున్నాం**

**ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్, కుందనగుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం**







**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోని గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని, దేశ అభివృద్ధిలో గ్రామాలే పట్టుకొమ్మలని ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వీరభద్ర గౌడ్, కుందనగుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం అన్నారు. శనివారం చిప్పగిరి మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామంలో పింఛన్ల పంపిణీకి, సిసి రోడ్డు నిర్మాణం భూమి పూజ కోసం ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ ను పూలమాల శాలువాతో సత్కరించి ఘనంగా ఆహ్వానించారు. గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుండి సుంకులమ్మ దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ పూజా నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన రెండు మూడు నెలల్లోనే గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు ఎటువంటి నిధులు కేటాయించకుండా, గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఉపాధి హామీ రూ.20 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు గ్రామాలు అని తెలిసిన నాయకులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధాప్య పింఛన్ రూ.4000 రూపాయలను ఒకేసారి పెంచి లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్నామని, ఒకటో తేదీ అందించవలసిన పింఛను 1 వ తేదీ ఆదివారం ఉండడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రజిని, దేగులపాడు సర్పంచ్ నీలకంఠ, జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు మేకల రవి, సీనియర్ నాయకులు తిమ్మయ్య, వన్నాల ఆంజనేయులు, హంపయ్య, కర్రి గోవిందు, బెల్డోన గోవిందు,మాజీ కన్వీనర్ కిష్టప్ప,పోతురాజు రాముడు, పురుషోత్తం నంచర్ల మాజీ ఎంపీటీసీ శివలింగ,సంజీవ, మేకల రామాంజనేయ,సోమశేఖర్, భోగేష్ స్వామి,జనార్దన్ స్వామి, అమ్రేష్,ఎంపీడీవో అల్లా బకాష్, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, నాయకులు ఓబయ్య, కొండ నెట్టప్ప, కొండ రామాంజనేయులు, నగరడోన అంజి, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆధ్వర్యంలో ఘనంగా...
# కార్తీకదీపం వేడుకలు

**హొలగుంద నవంబర్ 30 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక కోటే చిన్న ఆంజనేయస్వామి దేవాలయం నందు అలాగే వివిధ శివాలయాలలో కార్తీక మాసపు





ఆఖరి శనివారం అన్ని పురస్కరించుకొని కార్తీక దీపోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని యువత పెద్ద ఎత్తున రంగురంగుల దీపాలతో అలంకరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్తీకదీపోత్సవ వేడుకలలో మండల కేంద్రంలోని యువత కాకీ సీతయ్య ,బిజెపి ప్రసాద్, ల్యాబ్ గిరి, మల్లికార్జున, డాక్టర్ బిశ్వాస్, తదితరులు పాల్గొని వివిధ ఆలయాలలో కార్తీక దీపాలను వెలిగించి భక్తులకు కనువిందు చేశారు. చిన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయ స్వామిని వివిధ పూల అలంకరణతో అందంగా తీర్చిదిద్ది భక్తులకు కనువిందును కలిగించారు.

## లేప్రోసి సర్వేపై అవగాహన కల్పించిన వైద్యులు

**మణుగూరు నవంబర్ 30 సూర్య న్యూస్:** పట్టణంలోని శివలింగాపురంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఎల్.సి.డి–లేప్రోసి కేస్ డిటెక్షన్ కాంపెయిన్. డిసెంబర్ 2



నుండి 15 వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని వైద్యులు డాక్టర్ శివకుమార్, నిశాంత్ రావు తెలిపారు. ప్రతి ఆశా కార్యకర్తలు తమ పరిధిలో గల జనాభాలో స్పర్శ లేని రాగి రంగు లేదా గోధుమరంగ మచ్చలు గుర్తించి ఆ మచ్చల మీద చెమట లేని వాటిని గుర్తించి మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ఈ సర్వే డిసెంబర్ 2 నుండి 15 వరకు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే కి సంబంధించి అవగాహన ఆశాలకు కల్పించారు. ఈ సర్వేకి సంబంధించి లాజిస్టిక్స్ ఆశాలకు అందజేశారు. ఈ14 రోజులపాటు జరిగే కార్యక్రమాన్ని ప్రతి ఆశ వర్కర్ విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్లు ఫీల్డ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, పి.హెచ్.సి సిబ్బంది, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## స్టేట్ హెూం మరియు బాలుర పర్యవేక్షణ గృహమును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రకాష్ బాబు

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 30 సూర్య న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రకాష్ బాబు పట్టణంలోని కె.వి. స్టేట్



హెూం మరియు బాలుర పర్యవేక్షణ గృహమును సందర్శించారు. ముందుగా ప్రకాష్ నాగర్ లోని కె.వి. స్టేట్ హెూం ను సందర్శించి అక్కడ వసతులని పరిశీలించారు. ఆ తరువాత బాల సదనమును సందర్శించి చిన్నారులతో మాట్లాడరు. వారికి అక్కడ ఏ విధమైన అసౌకర్యం ఉన్న తెలియజేయాలన్నారు. అనంతరం ఉద్యోగినుల వసతి గృహమును సందర్శించి వసతులను పరిశీలించారు. ఆ వసతి గృహ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్కడ అందచేస్తున్న ఆహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం బాలుర పర్యవేక్షణ గృహమును సందర్శించిన న్యాయమూర్తి అక్కడి వసతులను పరిశీలించి బాలురుతో కాసేపు మాట్లాడరు. శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలన్నారు. న్యాయ మార్గాన్ని అనుసరిస్తే జీవితంలో ప్రశాంతత, గౌరవం లభిస్తాయని లేదంటే జీవితం దుర్బలం అవుతుందని వివరించారు. వారికి ఎలాంటి న్యాయ సేవలు కావాలన్న జిల్లా న్యాయ సేవాధికర సంస్థకి తెలియజేయాలన్నారు.

## గంధంపల్లి రైతు వేదికలో ఘనంగా రైతే రాజు పండుగ


**మహబూబాబాద్ నవంబర్ 30 సూర్య న్యూస్:–** బయ్యారం మండలం గంధం పల్లి రైతు వేదికలో నిర్వహించిన రైతే రాజు కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి



విక్రమార్క వచ్చువల్ గా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న అభివృద్ధి పథకాలను రుణ మాఫీ పై పూర్తి వివరణతో అవగాహనా కల్పించారు. రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రము లో ప్రతి రైతు రాజేనని అన్నారు. సరిగ్గా ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు%ూ%పొలానికి వెళ్లి అరక కట్టాల్సిన రైతు%ూ%పోలింగ్ బూతుకు వెళ్లి "మార్పు" కోసం ఓటేశాడు...ఆ ఓటు అభయహస్తమై%ూ%రైతన్న చరిత్రను తిరగరాసిందన్నారు మూల మధుకర్ రెడ్డి...ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ%ూ%రూ.7,625 కోట్ల రైతు భరోసా%ూ%ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్%ూ%రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్%ూ%రూ.1433 కోట్ల రైతుబీమా%ూ%రూ.95 కోట్ల పంట నష్ట పరిహారం%ూ%రూ.10,547 కోట్ల ధాన్యం కొనుగోళ్లు చేపట్టామన్నారు. ఒక్క ఏడాదిలో %ూ%54 వేల కోట్ల రూపాయలతో%ూ%రైతుల జీవితాల్లో పండగ తెచ్చాం అన్నారు.ఇది నెంబర్ కాదు%ూ%రైతులు మాపై పెట్టుకున్న నమ్మకం నిలబెట్టుకున్నామన్నారు. ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు పొలానికి వెళ్లి అరక కట్టాల్సిన రైతు%ూ%పోలింగ్ బూతుకు వెళ్లి "మార్పు" కోసం ఓటేశాడు. ఈ సంతోష సమయంలో అన్నదాతలతో కలిసి రైతు పండుగలో భాగంగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రైతులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజ్జా వెంకటేశ్వర్లు,చాగర్లమూడి భాస్కర్, ప్రవీణ్ నాయక్, గంద్రతి భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ,ఏ ఈ ఓ లు నాగార్జున, పూజిత, రచన, రైతులు పాల్గొన్నారు.

## నిజాలు రాసే విలేకర్లపై కేసులుపెట్టడం తగదు

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది**



**కర్నూలు బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్ :** నిజాలు రాసే జర్నలిస్టులపై అధికార పార్టీ నాయకలు కేసులు పెట్టి పత్రిక గొంతును నొక్కే ప్రయత్నం చేయడం సరికాదని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహానంది అన్నారు.శనివారం ఎంపీపీ రంగమ్మ స్వగృహం లో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆదోనిలో ఎర్ర మట్టి దందా పై ఆంధ్రజ్యోతి లో కథనం ప్రచురించిన విలేకరి పై అధికార పార్టీ కు చెందిన మహిళా నేత గుడిసె కృష్ణమ్మ కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు.ఇప్పటికైనా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రవి పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయం పై టీడిపి అధిష్ఠానం ఆమె పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు జట్టప్ప గారి వీరేష్, భరత్, పరమేష్, మల్లప్ప పాల్గొన్నారు.

# తపాలా కార్యాలయ భవనానికి శంకుస్థాపన







**ప్యాపిలి నవంబర్ 30 సూర్య న్యూస్ :** పట్టణంలో 44 లక్షలతో నిర్మిస్తున్న తపాలా కార్యాలయ భవన నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి హాజరై శనివారం శిలాఫలకాన్ని ప్రారంభించారు. ముందుగా వారిని పిఎంజి ఉపేంద్ర, పిఎస్పి జనార్దన్ రెడ్డి,చంద్ర మౌళిశ్వర్ రెడ్డి,ప్యాపిలి పోస్ట్ మాస్టర్ మోహన్ నాయక్ డోన్ డివిజన్ తపాలా కార్యాలయ సిబ్బంది, ఎంపీ ఏమ్మెల్యేలకు పూర్ణకుంభంతో మేళా తాళలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి శాలలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ తపాల శాఖ ద్వారా పలు రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ఖాతాదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందచేశారు. స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం ఎమ్మెల్యే కోట్లను కలిసి కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బస్సు బైక్ ఢీ

**ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకునికి గాయాలు**



**తుగ్గలి నవంబర్ 30సూర్య న్యూస్** మండల పరిధిలోని గల రాతన గ్రామ బస్టాండ్ సమీపంలో శనివారం రోజున ద్విచక్ర వాహనం బస్సు ఢీకొన్నాయి. పత్తికొండ వైపు వెళు న్న బస్సు తుగ్గలి వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. బస్సు ఢీ కొనడంతో పగిడిరాయి కొత్తూరు గ్రామానికి చెందిన యువకుడు వంశీ (24) కాలికి తీవ్ర గాయమయ్యింది.మెరుగైన చికిత్స కొరకు అంబులెన్స్ ద్వారా పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే కు వినతి

**కాకినాడ బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్** రాష్ట్రంలో పనిచేస్తున్న 104 ఉద్యోగులను సమస్యలను పరిష్కరించి 104 వైద్య సేవలను పిహెచ్సి మెడికల్ అధికారి ద్వారా వైద్య



సేవలు అందించాలనే డిమాండ్లు పరిస్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్పకు వినతిపత్రం సిబ్బంది అందజేసారు. ఈ సందర్బంగా 104 ఉద్యోగులుకు వేతనాలను సకాలంలో చెల్లించాలని, 104 వైద్య సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము రూ. 60 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా ధనము వృధాకాకుండా చూడాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓ లకు జిఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పియఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని, డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఇంకా ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని, 104ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని ఎమ్మెల్యే కు విన్నవించారు.

## ఏకోపాధ్యాయ పాఠశాల మాస వర్గ సమావేశం

**లేపాక్షి నవంబర్ 30 సూర్య న్యూస్ :** ఏకోపాధ్యాయ పాఠశాలలో నెల నెల మాతాజీ ఆచార్యుల మాస వర్గ లేపాక్షి ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది.



పిల్లల యొక్క అటెండెన్స్ రిజిస్టర్లు మరియు పిల్లలకు ఆటపాటలతో నిర్వహించే ఏకల్ అభియాన్ సంస్థ యొక్క విధి విధానాలను ప్రతినెల గిరిజన ప్రాంతాలలో వెనుకబడిన గ్రామాలలో పిల్లలకు చదువు పిల్లల వద్దకే పాఠశాల అనే ఉద్దేశంతో ఈ పాఠశాలను నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో అంచల్ సాదక్ సుబ్బరాయప్ప హిందూపూర్ ప్రశిక్షక్ జి వేణుగోపాల్, ఆచార్య మాతాజీలు నరసింహమూర్తి, జ్యోతి, మమత, శిల్ప, అరుణ, సౌజన్య రుక్మిణి, గాయత్రి, మంజుల, పావని, లలితమ్మ, శ్రీలేఖ, అంజలీదేవి, నాగమణి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ఫెంగల్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కృష్ణపట్నం ఓడరేవులో 6 వ నెంబర్ ప్రమాద సూచిక**

**మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు**

**రెవిన్యూ, వ్యవసాయం మరియు ఇరిగేషన్ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలి**

**లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలి**

**అవసరమైతే టిడిపి నాయకులు సహాయక కార్యక్రమాలలో పాల్గొనేందుకు సిద్ధంగా వుండాలి**



**నెల్లూరు/ కోవూరు నవంబర్ 30 సూర్య న్యూస్** ఫెంగల్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో కోవూరు నియోజకవర్గం ప్రజలు మరియు అధికారులు అప్రమత్తంగా వుండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కృష్ణపట్నం ఓడరేవులో 6 వ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసి వున్న నేపథ్యంలో ఇందుకూరుపేట, విడవలూరు మండలాలలోని మత్యకారులు వేటకు వెళ్లొద్దని కోరారు. రైతు సోదరులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బందితో సమన్వయంతో చేసుకుంటూ లోతట్టు ప్రాంతాలలోని చెరువులు, ప్రధాన కెనాల్స్ పటిష్టత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారులందరు మండల సహాయక కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో వుండాలని ఆదేశించారు. అవసరమైతే సహాయక కార్యక్రమాలలో పాల్గొనేందుకై స్థానిక తెలుగుదేశం నాయకులు సన్నద్ధంగా కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు.

**వివిధ బ్యాంకుల సహకారం తో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపే**

## ఔట్ సోర్సింగ్ సిబ్బంది కి హెల్మెట్లు పంపిణీ

**హెల్మెట్ ధారణ భారం కాదు మన బాధ్యత ... జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 30 సూర్య న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు గజిల్లా కోర్ట్ ఆవరణలో "రోడ్డు ప్రమాదాల నివా రణ" మరియు "హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యక త"



పై కోర్ట్ సిబ్బంది కి విజ్ఞాన మరియు అవగాహనా సదస్సు నిర్వహించారు. రాజమహేంద్రవరం లో వివిధ బ్యాంకుల సహకారం తో హెల్మెట్ లేకుండా ద్వి చక్ర వాహనం నడిపే ఔట్ సోర్సింగ్ సిబ్బంది కి హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం ప్రమాదకరం మరియు చట్టరిత్యా నేరం అని తెలిపారు.అతి వేగం ప్రమాదకరమని, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరు వాహనాలు నడపరాదని అన్నారు. హెల్మెట్ ధరించడం శిరస్సు పై బరువుగా భావించుకుండా అది మీ బాధ్యతగా భావించాలి అని తెలిపారు.


## శ్రీ రాఘవేంద్ర స్వామి ని దర్శనార్థం విచ్చేసిన జిల్లా ఎస్పీ





**మంత్రాలయం నవంబర్ 30 సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం శనివారం జిల్లా ఎస్పీ బిందుమాదవ్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి ముందుగా శ్రీ మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీ మఠం పరిమళ ప్రసాదం అందజేశారు. వీరి వెంట శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ స్వామి, మంత్రాలయం సిఐ రామాంజులు, ఎస్సై పరమేష్ నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇంటిముంగటే ఎన్టీఆర్ భరోసా పెన్షన్





**కర్నూలు బ్యూరో నవంబర్ 30 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను లబ్ధిదారులు నిరాశ పడకుండా ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు వారి ఇంటి ముంగిటే చేకూరేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లో ఆదేశాలు జారీ చేయడంతో వారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి బి వీరభద్ర గౌడ్ నియోజకవర్గంలోని ఆలూరు, ఆస్పరి ,చిప్పగిరి, తదితర మండలాలలో విస్తృత పర్యటన గావించి లబ్ధిదారుల ఇంటిముంగటే వారికి పింఛను అందజేశారు. ఈ నేపథ్యంలో ఆయన వివిధ మండలాలలోని గ్రామాలలో పింఛను పంపిణీ చేస్తూ కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సమావేశంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పెన్షన్ దారులకు నెలనెలా పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని తెలిపారు. అలాగే మరిన్ని సంక్షేమ పథకాలను త్వరలోనే ప్రవేశపెట్టి కూటమి ప్రభుత్వం అందరితో కలిసి సంక్షేమ పాలనను అంద చేస్తుందని ప్రజలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతా వాణి, చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్, ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బందితోపాటు, ఆస్పరి ఆలూరు చిప్పగిరి తెదేపా సీనియర్ నాయకులు డివిజన్ వార్డు అధ్యక్షులు క్లస్టరు యూనిట్ బూతు సెక్షన్ ఇంచార్జీలు తాలూకా స్థాయిలో వివిధ హెూదాలలో ఉన్న తెదేపా బీజేపీ జనసేన కూటమి నాయకులు తెలుగు యువత ఐటీడీపీ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నందమూరి నారా బీబీజే అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.